# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం, 25 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 168 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:10 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## దీపావళికి 2వేల ప్రత్యేక రైళ్లు

### కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్24(ప్రజాజ్యోతి): దీపావళి, ఛట్‌పూజ పండుగల సందర్భంగా 2వేల ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో రెండులక్షల మంది ప్రయాణికులకు ఎంతో ఊరటనిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమైంది. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులకు

మిగతా 2లో..

## నల్ల వెంకటేశ్వర్లకు ఘోష్ కమిషన్ ప్రశ్నలు

### డీపీఆర్ మార్పుపై నిజాలు ఆరా

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): కాళేశ్వరం కమిషన్ విచారణకు విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆయన్ను విచారణ కమిటీ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. ఆనకట్టల నిర్మాణం, నాణ్యత, నిబంధనలు, నిర్వహణపై పలు

మిగతా 2లో..



# ఉద్యోగుల సమస్యలపై కేబినేట్ సబ్‌కమిటీ

### సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

### ఉద్యోగ సంఘాల జెఎసితో సీఎం భేటీ

### పలు అంశాలపై ప్రతినిధులతో సీఎం చర్చ

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సబ్ కమిటీని నియమించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షుడిగా, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా.. కె.కేశవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పెండింగ్ డీఏలపై శుక్రవారం సాయంత్రంలోగా నిర్ణయం ప్రకటించ నున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా చర్చలు జరిపారు. దీపావళి తర్వాత శాఖల వారీగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై చర్చిస్తుందని సీఎం

మిగతా 2లో..

## తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు కీలకమైన నిర్ణయం

### సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇప్పటి వరకు డ్రగ్స్ వాడకం నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామస్థాయికి చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో స్కూల్‌కు సమీపంలో ఉన్న దుకాణాల్లో కూడా డ్రగ్స్ పెడ్లర్లు అమ్మకాలు మొదలు పెట్టారు. ఇలా రోజుకో రూపంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించే ముఠాలను అరికట్టడం పోలీసులకు ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకట్రెండు డిపార్టమెంట్లతో దీన్ని నిర్మూలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా చైతన్యం అవుతున్న వాళ్లు తక్కువమందే ఉంటున్నారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఓవైపు పెడ్లర్లపై ఉక్కుపాదం మోపుతూనే వినియోగ దారులను అరికట్టే

మిగతా 2లో..

### నేడే సింగరేణి కార్మికులకు

# దీపావళి బోనస్

- బోనస్ కింద రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా రూ.50 కోట్లు అధికం
- ఒక్కొక్క కార్మికునికి 93 వేల 750 బోనస్ చెల్లింపు
- రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన

రామకృష్ణాపూర్, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి ): దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను (శుక్రవారం) సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది

మిగతా 12లో..



## విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన సరికాదు

- ప్రజలపై భారంమోపే ఆలోచనమానాలి
- చిన్నతరహా పరిశ్రమలకు గుదిబండ కారాదు
- ఈఆర్‌సి ముందు ఎమ్మెల్యే వేముల వాదన

నిజామాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ డిస్కంలు వివిధ కారణాలు చెప్పి18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమైందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. రూ.963 కోట్ల ట్రూ అప్ ఛార్జీలు, రూ.16,364 కోట్ల

మిగతా 12లో..


# కాంగ్రెస్, బిజెపి దొందూ దొందే

### తెలంగాణ ఉద్యమం తరహాలో రైతు పోరుబాట

### అదికారులు, పోలీసులు దర్మం న్యాయం ప్రకారం నడుచుకొండి

### అదికారం శాశ్వతం కాదు .. అధికారం లోకి వచ్చాక మిత్తి తో చెల్లిస్తాం

### ఆదిలాబాద్ రైతు పోరుబాట సభలో బిఆర్ ఎస్ పార్టీ వర్కిం గ్ ప్రెసిడెంట్ కెటిఆర్



ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి) కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు దొందూ దొందే నని, రెండు ప్రభు త్వాలు కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూ ర్తిగా ఈ విఫలమయ్యాయని బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రా ష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారకరామారావు అ న్నారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జుమ్లా పిఎం- హైదరాబాద్ గల్లీ లో హౌలా సీఎం ఉన్నారని ఘా టుగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమం తరహాలో నే రైతు పోరుబాట ఉద్యమం చేపడతామని ఉద్యమాల గడ్డ అయిన ఆదిలాబాద్ నుంచి రైతు పోరుబాట ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నా రు. తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమం ఆదిలాబాద్ నుంచి ప్రారంభమై ఉధృత రూపాన్ని దాల్చిందని రైతు భరోసా రైతు రుణమాఫీ కొరకు చేపట్టే ఉద్య మాన్ని కూడా ఇక్కడి నుండే తీవ్రతరం చేస్తామని ఆయన పేర్కొన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ని రా మ్ లీలా మైదానంలో నిర్వహిం చిన రైతు పోరుబాట సభలో ముఖ్య అతిథిగా కేటీఆర్ పాల్గొ ని ప్రసంగించారు.

మిగతా 2లో..



### వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్టరింగ్

# యూనిట్

- రూ.650కోట్ల వ్యయంతో ఏర్పాటు
- యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్‌తో రాష్ట్ర ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్

మిగతా 12లో..

## తెలంగాణలో పెట్టుబడులకు జర్మనీ ఆసక్తి

### శ్రీధర్‌బాబుతో రైన్‌ల్యాండ్ ప్రతినిధి బృందం భేటీ

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): తెలంగాణలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీలోని రైన్ ల్యాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్‌ల్యాండ్‌కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం సచివాలయంలో శ్రీధర్ బాబుతో భేటీ అయింది. రైన్‌ల్యాండ్ మంత్రి డానియెల్ బృందం, చెన్నైలోని

మిగతా 12లో..

### రాహుల్ ఆలోచనలకు భిన్నంగా

# రాష్ట్ర కాంగ్రెస్

- ఫిరాయింపులను ప్రోత్సహించడం ఆశ్చర్యం
- ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు
- పోచారం శ్రీనివాసరెడ్డికి సలహాదారు పదవా
- ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవేదన



హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైనఎమ్మెల్సీ

మిగతా 12లో..

### పరస్పర భద్రత సూత్రం ఆధారంగా

# ఒప్పందం

### సరిహద్దుల్లో భారత్, చైనా ఒప్పందంపై రాజ్‌నాథ్

న్యూఢిల్లీ,అక్టోబర్24(ప్రజాజ్యోతి): వాస్తవాధీన రేఖ వెంబడి గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ భారత్- చైనాల మధ్య ఇటీవల కీలక గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. ఈ సందర్భంగా చర్చలకు ఉండే శక్తి ప్రాముఖ్యతను వివరించారు. పరస్పర భద్రత సూత్రం ఆధారంగా

మిగతా 12లో..

## కాంగ్రెస్‌కు ఏటీఎంలా మూసీ సుందరీకరణ



- మూసీ బాధితులకు మద్దతుగా నేడు బిజెపి ధర్నా
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి
- డీపీఆర్ లేకుండానే మూసీ పునరుద్ధరణ
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ ఈటల

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని

మిగతా 12లో..

## బాణాసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

### జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడి

హైదరాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి): నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## కుటుంబం అంతా జగన్.. మాయ !

జగన్ అంతరంగం ఏమిటో బయటపడ్డది. చెల్లికి తల్లికి వాటా చెల్లించకుండా కేసులు వేసిన ఘనుడు ..ప్రజలకు మేలు చేస్తాడని, చేశాడని అనుకోవడం భ్రమే అవుతుంది. నీకింత..నాకింత అన్న చందంగా ఐదేళ్లు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్ ఓ మంచి నేతగా మాత్రం నిరూపించుకోలేక పోయారు. అందివచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఎపిని దేశంలోనే అగ్రభాగానా నిలిపే అవకాశం వచ్చినా వదులుకున్నారు. ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయలేదు. రాజధాని అన్నది లేకుండా చేశారు. అభివృద్ది అన్నది లేకుండ ఆచేశారు. బటన్ నొక్కడే అభివృద్ది అని భ్రమింప చేశారు. విశాఖలో రాజసౌధాలు నిర్మించుకున్నారు. తానే మళ్లీ ముఖ్యమంత్రి అయి..అందులో విలాసాలు సాగించాలని అనుకున్నారు. ఇలా చెప్పకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ప్రజలను ఓటింగ్ యంత్రాలుగా గుర్తించి వారికి తాయిలాలు పంచి, వారినుంచి ఓట్లు పొందాలని చూశారు. కానీ ప్రజలు జగన్ నైజాన్ని గమనించి గట్టిగా బుద్ది చెప్పారు. ఇంతటి వికృత ప్రవర్తన కలిగిన వ్యక్తి.. దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరును భ్రష్టు పట్టించారు. తండ్రిలా జగన్ ఏనాడూ ప్రజల గురించి ఆలోచించలేదు. ప్రజలను దూరం పెట్టారు. ఇప్పుడు అధికారం పోగానే నా ప్రజలో అంటూ పాలోమని పోవడం..పరామర్శించడం మాత్రం నేర్చుకున్నారు. ఇలా నమ్మిన ప్రజలే జగన్‌ను గద్దె నెక్కించిన పాపానికి ఐదేళ్లపాటు అష్టకష్టాలు అనుభవించారు. రాజధాని లేకుండా పోయింది. అడుగు మేర రోడ్డు కూడా పడలేదు. లిక్కర్, ఇసుక, భూముల దోపిడీ జరిగింది. ఈ విషయంలో ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇంతలా విపరీత ప్రవర్తన ఉన్న జగన్ తన చిన్నాన్న మర్డర్ కేసును తేల్చాలని ఏనాడూ భావించలేదు. ఇప్పుడు కుటుంబానికి న్యాయం చేయడానికి ముందుకు రావడం లేదు. అందుకే జగన్ చుట్టూ ఇలాంటి వారే చేరారు. మాట తప్పను.. మడమ తిప్పను అని పదేపదే చెప్పే వైకాపా అధినేత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తన సొంత కుటుంబంలోని తల్లి, చెల్లి విషయంలోనే మాట తప్పి, మడమ తిప్పారు. ప్రేమతో చెల్లికి ఆస్తులు ఇస్తానని అవగాహన ఒప్పందం కుదుర్చుకుని మరీ ఇప్పుడు తూచ్ ఇవ్వనుపో అన్నారు. రాజకీయంగా విభేదించారన్న కారణంగా తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై ఏకంగా కోర్టుకెక్కారు. షర్మిల రాజకీయంగా, వ్యక్తిగతంగా ఆరోపణలు చేసి తన పరువు, ప్రతిష్ఠలను దెబ్బతీశారని, ఆమెకు తనపై ప్రేమ లేదని తేలిందని, అందువల్ల చెల్లికి ఇచ్చిన గిఫ్ట్‌డీడ్‌ను రద్దు చేసుకుంటున్నానని వెల్లడించారు. ఆమెను దూరం పెట్టిందే జగన్. ఆమెను రాజకీయంగా దూరం చేసి, ఏకాకిని చేసిన తరవాతనే షర్మిల తెలంగాణలో కాలు మోపారు. తల్లిని పార్టీ బాధ్యతల నుంచి దూరం చేశారు. ఇవన్నీ కూడా కావాలనే చేసిన జగన్ ఇప్పుడు ఆస్తుల విషయంలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తారని అనుకోవడం మనదే తప్పు. జగన్ ప్రజల ఆస్తులనే తనవిగా చేసుకున్న తీరును గత ఐదేళ్లలో చూశాం. ఎపిని 50 ఏళ్లపాటు వెనక్కి నెట్టారు. ఫ్యూడల్ మనస్తత్వంతో పాలన చేసే వారికి తరతమ భేదాలు ఉండవు. అందుకే ఇప్పుడు ఇంట్లోనూ వాటాలు, ఆస్తుల గొడవలు సృష్టించారు. ఇలాంటి వారు ఎంతకైనా తెగిస్తారని షర్మిల అంటూనే ఉన్నారు. ప్రేమానుబంధాలతో ఆస్తుల్లో వాటా ఇచ్చారన్న కృతజ్ఞత లేకుండా షర్మిల తనకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టిందని జగన్, భారతిలు పేర్కొన్నారు. అంతేగాకుండా అవాస్తవాలు, తప్పుడు ప్రకటనలు చేశారని పేర్కొన్నారు.ఈ చర్యలు తనను రాజకీయంగా వ్యతిరేకించడంతోపాటు వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీశాయన్నారు. అంతేగాకుండా అన్నాచెల్లెళ్ల అనుబంధంపై ప్రభావం చూపి ప్రేమ, అనుబంధాలను తగ్గించేలా చేశాయన్నారు. రాజకీయ ప్రేరేపితు రాలైన చెల్లి వ్యక్తిగతంగాను బురద చల్లారని, దీంతో ఆవేదనకు గురైన తాను తమ మధ్య ఎలాంటి ప్రేమ మిగలలేదని గుర్తించినట్లు తెలిపారు. అందుకే చెల్లికి ఇవ్వాలన్న వాటాలు ఇవ్వడానికి చేసిన అవగాహన ఒప్పందం, తల్లికి గిఫ్ట్‌డీడ్ అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. షర్మిల దురుద్దేశపూరిత చర్యల ద్వారా వాటాల బదలాయింపు అక్రమంగా జరిగాయని పేర్కొన్నారు. నిజమే రేపు..ఓటర్లు కూడా తమకు ఓటేయలేదని వారికి ఎలాంటి ప్రయోజనాలు కల్పించబోనని కూడా జగన్ చెప్పే ఆస్కారం ఉంది. జగన్ ప్రవర్తనను గుర్తించి ఓటర్లు ఇప్పటి నుంచే జాగ్రత్తగా ఉండాలి. తన ప్రయోజనాలకు భిన్నంగా ఉండే ఎవరిని కూడా జగన్ క్షమించరు. వారు కుటుంబ సభ్యులైనా, రాజకీయ నేతలైనా, ప్రజలైనా జగన్‌కు ఒక్కటే. ఐదేళ్ల పాలనలో ఇదే అనుసరించారు. ఇప్పుడు కుటుంబంలో అనుసరిస్తున్నారు. చెల్లి షర్మిలకు ఆస్తి పంపకాల్లో భాగం ఇవ్వడానికి కుదిరిన ఒప్పందంలో భాగంగా ట్రస్టీగా తల్లి విజయమ్మ పేరుతో గిఫ్ట్‌డీడ్ చేసిన జగన్ ఇప్పుడు దాన్ని రద్దు చేసుకుంటానంటున్నారు. గిఫ్ట్‌డీడ్‌లో పేర్కొన్న ఆస్తులను ఆటంకాలు లేకుండా అనుభవించవచ్చని, ఇందులో దాతతోపాటు ఎవరూ జోక్యం చేసుకోరనేది ఒప్పందంలో కీలకాంశం. అయితే తనతో సహా ఎవరూ ఆస్తి పంపకాల్లో జోక్యం చేసుకోరని హామీ ఇచ్చాక దానికి విరుద్ధంగా రద్దు చేసుకోవడం చెల్లదని న్యాయనిపుణులు చెబుతున్నారు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సంపాదించిన ఆస్తుల్లో తనకు, తన పిల్లలకు దక్కాల్సిన వాటా ఇవ్వకుండా.. సోదరుడు జగన్ అన్యాయం చేశారని మరోవైపు వైఎస్ షర్మిల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అరకొర ఆస్తులిచ్చి వెళ్లగొట్టాలని చూడటమే కాకుండా, ఆస్తుల పంపకానికి సంబంధించి తనతో చేసుకున్న ఒప్పందాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. తల్లిపైనా, చెల్లిపైనా కేసు పెట్టి, కుటుంబాన్ని కోర్టుకీడ్చేంత నీచానికి ఒడిగట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల విషయం సెటిల్ చేసుకోవాలంటే.. జగన్‌కు, అవినాష్‌రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడకూడదని తనకు షరతు పెట్టడంపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మొత్తంగా జగన్ ఆస్తుల గొడవ కారణంగా ఆయన మనస్తత్వం ప్రజలకు అర్థం అయివుండాలి. ఐదేళ్లుగా అనుభవంలోకి వచ్చి ఉండాలి. అందువల్ల ఎపి ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే. జగన్ లాంటి నేతలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రాజకీయాల్లో త్యాగాలు చేయని వారిని కూడా ప్రజలు ఆదరించరాదు.

## అర్ధరాత్రికి తీరందాటనున్న దానా తుఫాన్

విశాఖపట్నం,అక్టోబర్24(ప్రజాజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుఫాన్.. ఎలాంటి బీభత్సం సృష్టిస్తుందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. దానా తుఫాన్ తీవ్ర తుఫాన్‌గా మారిందని వాతావరణశృాఖ అధికారులు అన్నారు. అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం మధ్య.. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరం వద్ద దాటుతుందని తెలిపారు. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం ఉంటుందని తెలిపారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని వెల్లడించారు. కళింగపట్నం,భీమునిపట్నం, విశాఖపట్నం , గంగవరం పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశామని అన్నారు. తుఫాన్ తీరం దాటిన తర్వాత ఉత్తరాంధ్రలో ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని తెలిపారు. అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. గురువారం ఒడిశాలో తుఫాన్ తీరం దాటనుంది. తుఫాన్ ప్రభావం జిల్లాపై ఎక్కువగా చూపనుందని.. ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. గురువారం బలమైన ఈదురుగాలులు.. గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వెల్లడించింది. దీంతో జిల్లా అధికారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ (08942-240557) ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రంలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయించారు. తుఫాన్ తీరం దాటాక.. భారీవర్షాలు రెండు రోజుల పాటు కురుస్తాయని.. పైగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాలపై ఎక్కువగా ప్రభావం ఉంటుందని నివేదికలో వెల్లడైంది. దీంతో ఆయా మండలాల్లో అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అవసరమైతే కంట్రోల్‌రూమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఇచ్ఛాపురం నియోజకవర్గం గురించి ప్రత్యేక బులిటెన్ విడుదల చేయనున్నారు. తీరప్రాంత మండలాల్లో తుపాను ప్రభావాన్ని.. నష్టాన్ని గుర్తించేందుకు.. ఇరవై డ్రోన్లను సిద్ధం చేశారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు గూగుల్ షీట్స్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే నాగావళి, వంశధార, బహుదా నదులు.. సాగునీటి చెరువులు... సముద్ర తీరప్రాంతాల వద్ద ప్రజలు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు. తుఫాన్ రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. ప్రజలకు ఏవిధమైన నష్టం కలగకుండా.. సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రణస్థలం మండలం కొవ్వాడ నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు సముద్రతీరం వరకు బుధవారం సాయంత్రం నుంచీ ఈదురుగాలులు వీస్తున్నాయి. అలలు ఎగసి పడుతున్నాయి. తుఫాన్ నేపథ్యంలో ప్రధానంగా ఉద్దానం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తితలీ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని ఇప్పటికీ మరచిపోలేకపోతున్నారు. తాజాగా దానా తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసు కోవడంతో రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో హిరమండలం, జలుమూరు తదితర మండలాల్లో వరి పంట కోత దశకు చేరుకుంది. ఈ సమయంలో తుఫాన్ వస్తే.. తమకు పంట నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ.25వేలకు పైగా ఖర్చు చేశామని.. పంట చేతికి అందివచ్చే సమయంలో తుఫాన్ ముప్పు వెంటాడుతోందని ఆవేదన చెందుతున్నారు



# కాంగ్రెస్, బిజెపి దొందూ దొందే

మొదటిపేజీ తరువాయి..

ఈ సభకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షు డు మాజీ మంత్రి జోగు రామ న్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడు తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎక్కడికక్కడే పనులు స్థంబించి పోయాయని అన్నా రు. తాను ఆదిలాబాద్ కువచ్చే టప్పుడు డిచ్ పల్లి దగ్గర పోలీ సుల భార్యలు రోడ్డు మీద ధ ర్నాలు చేస్తున్నారని,కాంగ్రెస్ పాలనలో పోలీసుల కుటుంబా లను పోలీసులే గుంజుకుపోయే పరిస్థితి ఉందని అన్నారు. తా ను ఇక్కడ కు వస్తుంటే ఉ ట్నూ రులో పోలీసులు నిన్ను అరెస్ట్ చేస్తారేమోనని జోగు రామన్న చెప్పారని,ప్రజల కోసం, రైతుల కోసం జైలుకు పోతానని, రెండు మూడేళ్లయినా జైల్లో ఉండడా నికి సిద్ధంగా ఉన్నానని ఎవ్వని అయ్యకు భయపడేది లేదని అన్నారు.కానీ ప్రజలే మర్లవడి, కాంగ్రెసోళ్లను ఉరికిచ్చి కొట్టే రో జులు దగ్గరలోనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడ బి డ్డలకు రూ. 2,500 ఇస్తా అని అన్నాడు. మరి మహిళలు లైన్ కట్టి పోలీస్ కేసు పెడితే,రైతులు రైతు భరోసా ఇవ్వలేదని లైన్ కట్టి రైతులు పోలీస్ కేసు పెడితేనిరుద్యోగులు 2 లక్షల ఉద్యో గాల కోసం కేసులు పెడితే ఒక్క కాం గ్రెసోడైనా మిగులుతాడా? అని ప్రశ్నించారు. తాము పదే ళ్లు అధికారం లో ఉన్నాం కానీ ఎప్పుడు ఇలాంటి పిచ్చి పను లు చేయలేదని పేర్కొన్నారు. పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగు లు న్యాయంగా, ధర్మంగా నడు చుకోవాలని, అధికారం శాశ్వ తం కాదని వచ్చేది మళ్లీ తమ ప్రభుత్వమేనని, ఎవరైనా ఎ క్కువ చేస్తే పేర్లు రాసి పెట్టు కోం డి మిత్తితో ఇస్తామని ఘాటువా హెచ్చరించారు.పెద్ద పెద్దోళ్లను చూసినం, రాజశేఖర్ రెడ్డి, చం ద్రబాబు నాయుడు లతోనే కొ ట్లాడినం, ఈ చిట్టి నాయుడు ఎంత? వీడిని చూసి మనం భ యపడాల్నా? అని అన్నారు. ప్రభుత్వ అధికారుల విషయం లో మళ్లీ చెబుతున్నా? చట్టం ప్రకారం నడుచుకోండి, లేదంటే తాము అధికారంలోకి వచ్చాక మిత్తితో సహా చెల్లిస్తామని అ న్నారు. హైడ్రా పేరుతో హైదరా బాద్‌లో 2 వేల ఇళ్లు కూల గొ ట్టేందుకు వెళ్లారు. ఆదిలాబాద్ లో ఇళ్లు కూలగొడతా అంటే ఒక పెద్దమనిషి ఒక మాట అ న్నందుకు ఒకాయనను జైల్లో పె డతామని భయపెడు తున్నార ని అన్నారు.100 రోజుల్లో అన్ని చేస్తా అన్నా లుచ్చా గాళ్లను జైల్లో పెట్టాల్నా, పేద ప్రజలను జైల్లో పెట్టాల్నా? అని ప్రశ్నించా రు. గరీబులు, రైతులు, విద్యా ర్థులు, నా మీద కేసులు పెడతా అంటే ఊరు కునే వాళ్లు ఎవరు లేరని అన్నారు. త్వరలో మహా రాష్ట్రలో ఎన్నికలు ఉన్నాయి, మీ పక్కనే ఉన్న మహారాష్ట్రకు వెళ్లి కాంగ్రెస్ మోసాలను చెప్పం డి అని కార్యకర్తలకు నాయకు లకు సూచించారు. మొత్తం అడ్డగోలు హామీలు ఇచ్చి తెలం గాణ ప్రజలను ఎట్ల మోసం చేశారో వాళ్లకు చెప్పండి అని అన్నారు.కాంగ్రెస్ లుచ్చా గాళ్ల కు ఓట్లే స్తే మళ్లీ మోసం జరుగు తుదని మహారాష్ట్ర వాళ్లకు చెప్పాలని సూచించారు. ఉద్య మంలో ఆదిలాబాద్ ముందు ఉన్నదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్ర భుత్వంపై కూడా ఇక్కడి నుంచే అగ్గి అంటు కున్నదని అన్నారు. ఇక్కడి ముఖరా (కె) రైతులు కాంగ్రెస్ లుచ్చాలు ఇచ్చిన హా మీలు ఏమయ్యాయని రాహు ల్ గాంధీకి పోస్ట్ కార్డులు రాసి, పోస్ట్ కార్డు ఉ ద్యమం ప్రారం భిం చారని అన్నారు.కొమురం భీమ్ పుట్టిన గడ్డలో ఇలాంటి ఉద్యమాలు ఇంకా వస్తాయని పేర్కొన్నారు.ఇక్కడ రైతులు రుణమాఫీ కాలేదని సి ఎం ది షిబొమ్మలు కాలబెడితే వాళ్లను జైల్లో పెడుతున్నారని ఆరోపిం చారు. రైతులు జైలుకు వెళ్లా ల్సిన అవసరం లేదని, తమకు మీరు శక్తిని ఇవ్వండి మీకోసం మేము జైలుకు వెళ్తామని చె ప్పారు. కాంగ్రెస్ కంటే బీజేపీ వాళ్లు మరీ ప్రమాదకరమని, ఇక్కడ ఎమ్మెల్యే, ఎంపీ బీజేపీ వ్య క్తులేనని,గుజరాత్‌లో పత్తి క్వింటాలుకు రూ. 8,800 ఉంటే అక్కడి కన్నా మనకు తక్కువ ధర ఇస్తారంట అని అన్నారు.

గుజరాత్‌కు ఒక నీతి, మనకు ఒక నీతా? అని ప్రశ్నించారు. గుజరాత్‌లో కంటే తెలంగాణ పత్తి క్వాలిటీ అని పరిశ్రమ వర్గా ల వాళ్లే తాను మంత్రిగా ఉన్న ప్పుడు చెప్పారని అన్నారు.

గుజరాత్‌లో ఇచ్చినట్లే పత్తికి ఆదిలాబాద్ లో రూ. 8800 ఇవ్వాలని, లేదంటే కాంగ్రెస్ పై ఎట్ల కొట్లాడుతామో బీజేపీపై, ఇక్కడి ఎం పి, ఎమ్మెల్యే లపై అట్లనే కొట్లాడుతామని హెచ్చ రించారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను స్టార్ట్ చేస్తా మని హామీ ఇచ్చారు. మరీ ఇ ప్పటి వరకు స్టార్ అయ్యిందా? అని ప్రశ్నించారు.ప్రదాని మోడీ రూ. 15 లక్షలు రాలేదని, సి ఎం రేవంత్ రెడ్డి రూ. 15 వేలు రాలేదని పేర్కొన్నారు.అక్కడ జుమ్లా పీఎం ఉ న్నాడని,ఇక్కడ హౌలా సీఎం ఉన్నాడని ఘా టుగా వ్యాఖ్యానించారు. బీసీ లకు స్థానిక సంస్థల్లో రిజర్వేష న్లు, బీసీ సబ్ ప్లాన్ అన్నాడని, మైనార్టీ, యువజన, మహిళా డిక్లరేషన్ అన్నాడని, అన్ని వ ర్గాల వారికి హామీలు ఇచ్చి ఎ వ్వరినీ వదలకుండా మోసం చేశారని విమర్శించారు.ఇంకా మూడేళ్ల కొట్లాడేది ఉందని, ఆదిలాబాద్ ప్రజలు మాకు పో రాటం తొవ్వ చూపారని అన్నా రు. రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా వచ్చే వరకు మనం పోరాటం చేయాల్సిందేనని కా ర్యకర్తలకు ఆయన పిలు పుని చ్చారు. రైతులకు రూ 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి ఆ బోనస్ బోగస్ అయ్యిందని, పత్తి రైతు చిత్తు అయ్యిండని, రైతు భరోసా కి దిక్కు లేదని అన్నారు.రైతుల కల్లాల వద్దకు మనమే పోదాం. కొనుగోలు కేం ద్రాల వద్దనే నిలదీద్దాం అని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ అంటే భారత రైతు సమితి కాదని రైతుల పక్షాన ఉండి, రైతు భరోసా పార్టీగా పోరాటం చేస్తామని ఆయన అన్నారు.



మరికొన్ని రోజులు అయితే వీళ్ల కు ఏడాది మాసికం పెట్టాల్సిన పరిస్థితి ఉంటుందని విమర్శిం చారు. రాష్ట్రమంతా కూడా కాం గ్రెస్ పార్టీకి బుద్ధి వచ్చేదాకా పో రాటం చేస్తూనే ఉందాం అని రై తులకు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.కేసీఆర్ ఉన్న ప్పుడు మతం పేరుతో రాజ కీ యాలు చేయలేదని, మనిషిని మనిషిగా చూస్తూ అందరికీ ప్ర యోజనం చేశారని అన్నారు.హిందూ మహిళలకు బతుక మ్మ చీరలు ఇస్తే, ముస్లింలకు, క్రైస్తవులకు రంజాన్, క్రిస్మస్ తోఫా ఇచ్చారని, మతాన్ని చూడకుండా అందరూ బాగు పడాలనే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ కార్యక్రమం బోథ్, ఆసీఫాబాద్ ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, మాజీ మం త్రి, జోగు రామన్న లు కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజీవ్,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్లు లోలం శ్యాంసుందర్, జనార్దన్ రాథోడ్, మాజీ డిసిసిబి చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రౌతు మనోహర్, మాజీ ఎమ్మెల్యేలు చిన్నయ్య, కౌశిక్ రెడ్డి, బాల్క సుమన్, నాయకు లు రోకొల్ల రమేష్, గంద్రత్ ర మేష్, చారులత, జాన్సన్ నా యక్, తుల శ్రీనివాస్, మెట్టు ప్రహ్లాద్, విజ్జగిరి నారాయణ, యూనుస్ అగ్బానీ, సాజిద్ ఖా న్, మాజీ మున్సిపల్ చైర్మన్ మనిషా తదితరులు పాల్గొ న్నారు.

## నల్ల వెంకటేశ్వర్లకు ఘోష్ కమిషన్ ప్రశ్నలు

మొదటిపేజీ తరువాయి..

ప్రశ్నలు వేశారు. గతంలోనూ నల్లా వెంకటేశ్వర్లును జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించింది. ఆయన్ను గురువారం మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. నల్లా వెంకటేశ్వర్లుపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజాలు, దస్త్రాల ఆధారంగానే సమాధానాలు చెప్పాలంది. కమిషన్ ముందు నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. కాళేశ్వరం డీపీఆర్‌పై నిర్ణయం ఎప్పుడు, ఎవరు తీసుకున్నారని ఆయన్ను ప్రశ్నించారు. 2016లో అప్పటి సీఎం ఆదేశాలతో నిర్ణయం జరిగిందని వెంకటేశ్వర్లు బదులిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన అప్పటి సీఎందేనని తెలిపారు. సమీక్షకు పిలిచేవరకు తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాతే డీపీఆర్ మార్పులు జరిగాయా అని కమిషన్ ప్రశ్నించింది. దానికి వెంకటేశ్వర్లు అవునని సమాధానమివ్వగా.. మార్పులు ఎవరు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఉన్నత స్థాయి కమిటీ ఆదేశాలతో మార్పులు జరిగినట్లు వెంకటేశ్వర్లు చెప్పారు. 3 ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సూచించిందన్నారు. ప్రభుత్వం, అధికారుల ప్రమేయం లేకుండానే వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించింది.

## దీపావళికి 2వేల ప్రత్యేక రైళ్లు

మొదటిపేజీ తరువాయి..

మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం మంత్రివర్గ నిర్ణయాలను అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరించారు. కేబినెట్ రెండు ప్రధాన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేసింది. ఏపీ రాజధాని అమరావతి రైల్వేలైన్‌కు ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కృష్ణా నదిపై కొత్తగా 3.2 కిలోమీటర్ల పొడవైన రైల్వే వంతెన నిర్మించనున్నట్లు చెప్పారు. అమరావతిని హైదరాబాద్, చెన్నై, కోల్‌కతా, నాగ్‌పూర్‌తో అనుసంధానించనున్నట్లు తెలిపారు. అలాగే. ఉత్తర బిహార్‌ను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానించేందుకు నార్కటియాగంజ్ రక్సాల్, సీతామర్హి, దర్భంగా ? సీతామర్హి ముజఫర్‌పూర్ మార్గాన్ని విస్తరించనున్నట్లు తెలిపారు. రూ.4553కోట్ల వ్యయంతో 256 కిలోమీటర్ల మేర డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. ఈ నిర్ణయంతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అంతరిక్ష రంగంలో స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.1000కోట్లతో వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు.

## తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు కీలకమైన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

ప్రయత్నాల్లో ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ప్రభుత్వ టీచర్లు, ప్రిన్సిపల్, రెవెన్యూ అధికారులను ఇందులో భాగస్వాములను చేయనుంది. వీరితోపాటు వైద్యులు, పారామెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. వీళ్లకు డ్రగ్స్ కంట్రోల్‌లో ప్రత్యేక శిక్షణ




ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పోలీస్ సర్వేలెన్స్‌కు దూరంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి వివరాలు సేకరించనున్నారు. వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, వాటికి దూరంగా ఉ ండేలా చేయనున్నారు. ఇలా దశల వారీగా వివిధ ప్రణాళికలు అమలు చేసి డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. పబ్బులు, ఇతర ప్రైవేటు పార్టీలపై దాడులు చేస్తోంది. అమ్మేవారిపై నిఘా పెట్టారు. కొంటున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. విమానాశ్రయం, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలో తనిఖీలు విస్తృతం చేశారు. అనుమానం ఉన్న వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉద్యోగులందరితోపాటు ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం చూస్తోంది.

# ఉద్యోగుల సమస్యలపై కేబినేట్ సబ్‌కమిటీ

మొదటిపేజీ తరువాయి..

తెలిపారు. జీవో 317పై మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.



### కొనుగోళ్ల కోసం సోయా రైతుల ఆందోళన

ఆదిలాబాద్,అక్టోబర్24(ప్రజాజ్యోతి):తేమ పేరిట సోయా పంటను కొనుగోలు చేయడం లేదని నిరసిస్తూ రైతులు ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలో ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలుపుతూ అంతర్రాష్ట్ర రహదారిపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాధిక మార్క్‌ఫెడ్ డీఎం ప్రవీణ్‌రెడ్డితో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. బేల సబ్ మార్కెట్ యార్డులో కొనుగోళ్ల కోసం సొసైటీ అధికారులు బుధవారం నుంచి గ్రామాలవారీగా సోయా కొనుగోళ్ల కోసం షెడ్యూల్‌ను ప్రకటించారని తెలిపారు. దీంతో సోయా పంటను తీసుకొచ్చామని పేర్కొన్నారు. కానీ, మార్కెట్ యార్డులో సొసైటీ అధికారులు తేమ శాతం అధికంగా ఉండడంతో కొనుగోలుకు నిరాకరించారని మండిపడ్డారు. మార్క్‌ఫెడ్ అధికారులు భేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

**టెండరు ప్రకటన నం.69_DRM_W_HYB Dt. 22.10.2024** PUB/1070

భారత రాష్ట్రపతి తరఫున దిగువ పనుల కోసం **డివిజనల్ రైల్వే మేనేజర్ /వర్క్స్**, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు **ఇ-ప్రొక్యూర్‌మెంట్** ద్వారా **15.11.2024న 15.00 గంటల** వరకు ఓపెన్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

**టెండర్ నం.:** 69_DRM_W_HYB **పని పేరు:** SC-MUE సెక్షన్: SSE/P.W/UMRI సెక్షన్ క్రింద ఐసోలేటెడ్ లొకేషన్లలో ప్రతిపాదిత సెస్ మరమ్మత్తు పనులు **సుమారు విలువ: రూ. 91,90,250/- E.M.D.: రూ. 1,83,800/-**

మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ **www.ireps.gov.in** ని దర్శించండి

A1370 **డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్/ హైదరాబాద్**

**తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి**

# మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో అలర్ట్

## తెలంగాణ, మహారాష్ట్ర, చతీష్ ఘడ్ సరిహద్దు జిల్లాల పోలీసులతో సమావేశం

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి) మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మహారాష్ట్ర, తెలంగాణ, చతీష్ ఘడ్ పోలీసులు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీస్ లో అంకిత్ గోయల్,ఐపిఎస్ ., డి వై , ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, గడ్చిరోలి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇట్టి సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) అధ్యక్షత వహించి, రాబోయే ఎన్నికలకు దృష్ట్యా మావోయిస్టుల కదలికలు, సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గురించి, ముఖ్యంగా మావోయిస్టుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి సంబంధిత సమాచారాన్ని పరస్పరం చేరవేర్చుకోవాలని నిర్ణయించారు. ఫలితంగా మావోయిస్టులను కట్టడి చేయడం సులభతరమవుతుందని ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించవచ్చని సంబంధిత అధికారులతో చర్చించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మెదట గా రామగుండం పోలీస్ కమీషనర్ , ఆసిఫాబాద్ ఎస్పీ , భూపాలపల్లి ఎస్పీ , మంచిర్యాల డీసీపీ , ఎస్ వి రాఘవేంద్ర రావు, ఎసిపి ఎస్ బి /ఎస్ ఐ బి రామగుండం రామగుండం కమీషనరేట్ ఆఫీస్ లో ఉన్న హెలిపాడ్ నుండి హెలికాప్టర్ ద్వారా గడ్చిరోలికి వెళ్లి సమావేశం కి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశం లో అధికారులు మాట్లాడుతూ... మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు, మూడు రాష్ట్రల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకొంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలని అన్నారు. తెలంగాణ తో పాటు ఇతర రాష్ట్రాల తో సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామల పై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్ బి డబ్ల్యు వారెంట్స్ ల విషయం లో మూడు రాష్ట్రాల పోలీసులు ఒకరి ఒకరు సహకరించుకోవాలని, మహారాష్ట్ర ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని సరిహద్దుల వద్ద భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవా ల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు. అసెంబ్లీ ఎన్నికలు సజావుగా పూర్తయ్యేలా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో శ్రీ. ఎం శ్రీనివాస్ ఐపీఎస్ ఐజి , కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం, అంకిత్ గోయల్ ఐపీఎస్ డిఐజి, గడ్చిరోలి, అజయ్ శర్మ డిఐజి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, అజయ్ శర్మ డి ఐ జి ఆపరేషన్ సిఆర్పిఎఫ్, కళ్యాణ్ ఎలెసెల ఐపీఎస్ ఎస్పీ కన్కెర్, వై.పి సింగ్ ఐపీఎస్ ఎస్పీ మోహాల మన్పూర్, నీలోత్పల్ ఐపీఎస్ ఎస్పీ గడ్చిరోలి, నూరుల్ హాసన్ ఐపీఎస్., ఎస్పీ భాంధ్ర, ముమ్మక్క సుదర్శన్ ఐపీఎస్ ఎస్పీ చంద్రాపూర్, గోరక్ బామరె ఐపీఎస్ ఎస్పీ గొండియా కిరణ్ కారే ఐపీఎస్ ఎస్పీ భూపాలపల్లి, శ్రీనివాసులు ఎస్పి ఆసిఫాబాద్. రాబిన్సన్ గురియా ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ నారాయణపూర్, దినేష్ సింహ ఐపీఎస్ అడిషనల్ ఎస్పీ బీజాపూర్, ఏ భాస్కర్ ఐపీఎస్ డిసిపి మంచిర్యాల, ఎం రమేష్ ఐపీఎస్ ఎడిషన్ ఎస్పి అడ్మిన్ గడ్చిరోలి, విశాల్ నాగార్గోజే డి.ఎస్.పి ఆపరేషన్ గడ్చిరోలి ,వి రాఘవేంద్రరావు ఏసిపి స్పెషల్ బ్రాంచ్ రామగుండం, రవీంద్ర భోసలే ఎస్డిపిఓ కురఖేద, సూరజ్ జగతప్ ఎస్డిపిఓ,గడ్చిరోలి, జగదీష్ పాండే ఎస్డిపిఓ పెందరి, చైతన్యకాదం ఎస్డిపిఓ ఈటపల్లి, యోగేష్ రత్నాకర్ ఎస్ డి పి ఓ., హేదారి, అజయ్, కొకటే, ఎస్డిపిఓ అహిరి అమర్ మోహిత్, ఎస్డిపిఓ, భామ్రాగడ్,, శశికాంత్ దసుర్ కర్ ఎస్డిపిఓ, జిమలగట్ట, సందీప్ నాయక్ ఎస్డిపిఓ సిరంచ, షెరెనిక్ లోదా ఐపిఎస్., అడిషనల్ ఎస్పీ అహెరి , తదితరులు పాల్గొన్నారు.



## గూడెంలో బాల బ్రహ్మానంద సరస్వతి నైమిశారణ్య పీఠాధిపతులు ప్రవచనాలు

దండేపల్లి, ప్రజాజ్యోతి : మంచిర్యాల జిల్లా దండపల్లి మండలంలోని గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానమునకు గురువారం పూజ్య శ్రీ బాల





బ్రహ్మానంద సరస్వతి నైమిశారణ్య పీఠాధిపతులు సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం సాంప్రదాయ ప్రకారం పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికిన పిదప దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం అందజేసినారు .తదనంతరం స్వామివారు శ్రీ సత్యనారాయణ స్వామి వారి లీలా విలాసం ప్రవచనం శ్రీ స్వామివారి అర్థమండపంలో చెప్పినారు. ఇట్టి కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ , వేదపండితులు నారాయణ శర్మ ,ముఖ్య అర్చకులు రఘు స్వామి, అర్చకులు సంపత్ స్వామి మరియు అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు .

## పెండింగ్ లో ఉన్న 5 డిఏ లు వెంటనే విడుదల చేయాలి

దండేపల్లి, ప్రజాజ్యోతి : పెండింగ్ లో ఉన్న 5 డిఏ లను వెంటనే విడుదల చేయాలని పిఆర్టీయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇప్ప రవి, పానుగంటి లచ్చన్న, రాష్ట్ర ఉపధ్యక్షులు సంగర్స్ రాజేశ్వరరావు అన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ 317 లో నష్టపోయిన వారిని వారి వారి స్థానికత ఆధారంగా జిల్లాలకు పంపాలి, పెండింగ్




బిల్లులన్నీ వెంటనే మంజూరు చేయాలి, కాలిగా ఉన్న పీజీ హెచ్ఎం పోస్టులన్నీ ప్రమోషన్స్ ద్వారా నింపాలని అలాగే పిఆర్సి వెంటనే అమలు చేయాలి అని పి ఆర్ టి యు తెలంగాణ దండేపల్లి మండల కార్యవర్గ సమావేశంలో అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులుగా నల్లెల్ల సంతోష్, జిల్లా కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్, మండల అసోషియేట్ అధ్యక్షులుగా బొలిశెట్టి బుచ్చన్న, ఉపాధ్యక్షులుగా జాడి చిన్నయ్య, మహిళా ఉపాధ్యక్షులుగా సౌజన్య, కార్యదర్శిగా అజమేరా శివప్రసాద్, మహిళా కార్యదర్శిగా శ్రీమతి కవిత కార్యవర్గాల్లో చోటు కల్పించినట్లు తెలిపారు. ఇట్టి సమావేశంలో జిల్లా నాయకులు చిట్ల రాజన్న, గుర్రం రామ్మోహన్ రావు, బోయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలు భాగంగా రక్తదాన శిబిరం



బెల్లంపల్లి, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి ) పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని స్థానిక పద్మశాలి భవన్ లో మెగా రక్తదాన శిబిరం శుక్రవారం రోజున సమయం 9:30 ఉదయం నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి ఎసిపి ఎ రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్,సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు రక్తదాన శిబిరానికి హాజరై విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదం బాధితులు,సికిల్ సెల్ వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం ఈ రక్తదాన శిబిరాలు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఒక వ్యక్తి ప్రాణాలు కాపాడిన వారమవుతామని అందుకే ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఈ రక్తదాన శిబిరానికి యువత,రక్తదాన దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు.

## కౌన్సిలర్ పై ఏసిపికి ఫిర్యాదు

బెల్లంపల్లి, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి): బెల్లంపల్లి మున్సిపాలిటీ 22వ వార్డు కౌన్సిలర్ గడ్డం అశోక్ గౌడ్ తనను





అవమానపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మున్సిపల్ ఏఈ సందీప్ గురువారం ఆరోపించారు. శవాలపై డబ్బులు ఏరుకుంటావని వాట్సాప్ గ్రూప్ లో కౌన్సిలర్ అవమానపరిచే విధంగా మెసేజ్ పెట్టడంతో, తీవ్ర మానసిక క్షోభకు గురైన తాను ఏసిపి రవికుమార్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## శుక్రవారం వారం నుంచి యథావిధిగా కొనుగోళ్లు

అక్టోబర్ 24 /10/ 2024 ముధోల్ (ప్రజాజోతి): భైంసా వ్యవసాయా మార్కెట్ లో శుక్రవారం వారం నుంచి సోయా కొనుగోళ్లు యథావిధిగా జరుగుతాయని వ్యవసాయా మార్కెట్ కమిటీ ఉన్నత కార్యదర్శి గురువారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు. ఈ నామ్ సర్వర్ సరిగా పనిచేయనందున భూసార బిట్ రెండు రోజులు గా తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలిపారు. సమస్య పరిష్కారము కావడంతో కొనుగోళ్లు ప్రారంబిస్తామని తెలిపారు. రైతులు గమనించలని కోరారు.




## ఏబిసిడి వర్గీకరణ సదస్సును విజయవంతం చేయండి

రామకృష్ణాపూర్, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి ): మందకృష్ణ మాదిగ తలపెట్టిన ఏబిసిడి వర్గీకరణ సదస్సు అక్టోబర్



27న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జన్నారంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల మాదిగ సోదరులు, ఉప కులాల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మందమర్రి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ జీడి సారంగం, క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రాచర్ల సరేష్ లు అన్నారు. గురువారం రామకృష్ణాపూర్ పట్టణంలోని జిటి హాస్టల్ వద్ద జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మాదిగల చిరకాల కోరిక ఎస్సీలలో ఉన్న ఏబిసిడి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేశారని పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చిందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో స్వాగతిస్తూ ఏ రాష్ట్రంలో వర్గీకరణ చేయకముందే అసెంబ్లీలో మాట ఇవ్వడం జరిగిందని, కానీ డీఎస్సీ ఉద్యోగాలకు సంబంధం లేకుండా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ జీడి సారంగం, క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ రాచర్ల సరేష్, మాజీ టౌన్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల పోచయ్య,పుల్లూరి కళ్యాణ్, కన్నూరి రాజేందర్, గుడిసెల తిరుపతి, తుంగ వెంకటేష్,అరేంద్ర కిరణ్, ఎమ్మెస్ఎఫ్ నాయకులు పులిపాక శ్రీనివాస్, రాచర్ల అనిల్ కుమార్, ఆవునూరి గట్టయ్య, మంతెన గోపి, కొంకటి శ్రీనివాస్,రేణిగుంట్ల అఖిల్, మారపల్లి సాయికుమార్, కన్నూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకి వైద్య పరీక్షలు

నిర్మల్ టౌన్ అక్టోబర్ 24 ( ప్రజా జ్యోతి ): నిర్మల్ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో గురువారం గ్రాండ్ హెల్త్ చాలెంజ్ కార్యక్రమం నిర్వహించారు. డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి కాల్ హెల్త్ టీం సహకారంతో ప్రారంభించారు. ఇంతకు ముందు





ఆర్టీసీ ఉద్యోగాలు అందరికీ వైద్య పరీక్షలు చేశారు. ఇప్పుడు ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు ఉద్యోగితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశముతో గ్రాండ్ హెల్త్ చాలెంజ్ లో భాగంగా అక్టోబర్ 24 నుండి 29 వరకు ఉద్యోగి జీవిత భాగస్వాములకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షల అనంతరం డాక్టర్ గారి సూచనలు తీసుకోవాలని డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ. రాజశేఖర్, ఆఫీస్ సూపరిండెంట్ సంతోష్ కుమార్, సెక్యూరిటీ హెడ్ గార్డ్ ప్రభుదాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) రైతు పోరుబాటలో భాగంగా రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని



ప్రశ్నించడానికి జిల్లా కేంద్రానికి వస్తున్న మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కు నేరడిగొండ మండలంలోని టోల్ ప్లాజా వద్ద ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గురువారం ఘన ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులను మాజీ మంత్రి కేటీఆర్ కు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిచయం చేశారు. అనంతరం ఆయనతో కలిసి జిల్లా కేంద్రానికి బయలుదేరారు.

## గిరిజన యూవకుడికి వరించిన డైరెక్టర్ పదవి

అక్టోబర్ 24/10/2024 ముధోల్( ప్రజాజోతి): ముధోల్ మండలం లోని ఏడ్బిడ్ తండా గ్రామానికి చెందిన సామాన్య కార్యకర్త గిరిజన యూవకుడు అయిన రాథోడ్ రాంనాథ్ కు భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి వరించింది. బుధవారం ప్రభుత్వం భైంసా మార్కెట్ కమిటి పాలకవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది .దింతో మండలానికి చెందిన యూవకుడు రాంనాథ్ కు మార్కెట్ కమీటీ డైరెక్టర్ పదవి లభించింది. దింతో భైంసా మార్కెట్ యార్డులో డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తకు, యూవకుడికి డైరెక్టర్ పదవి లభించడంతో పలువురు అభినందించారు .



## ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు

నార్నూర్ అక్టోబర్ 24(ప్రజా జ్యోతి ): మండల కేంద్రనికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు తరుడే వసంత్




ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు. గత ఆదివారం హైదరాబాద్ లోని బిర్లా ప్లానిటరియంలో శారదా ఏడ్యుకేషన్ సొసైటీ మరియు స్కైలైవ్ ఫౌండేషన్ ఆధ్వర్యలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్బంగా ఉపాధ్యాయులకు ఎక్సలెన్స్ అవార్డులు అందజేశారు. ఉ ట్నూర్ మండలంలోని పెర్కగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు మేమంటో అందజేసి శాలువాతో సత్కరించారు. నిర్వాహకులు డాక్టర్ కమలా మనోహర్, పట్నం సురేంద్రస్వామి ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన గ్రామస్తులు

లక్ష్మణ్ చందా అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ): లక్ష్మణ్ చందా మండలం పొట్టపెల్లి (కే ) గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ బదిలీపై వెళ్తున్న సందర్బంగా గ్రామస్తులు గురువారం ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి రాజు, వీడీసీ సభ్యులు చండాలి నరసయ్య, ఓబిసి మోర్చా బిజెపి మండల ప్రెసిడెంట్ నాగుల రాజు కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు




## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాం

### వసతి గృహ సంక్షేమ అధికారి భోగ మధుకర్.

వాంకిడి,అక్టోబర్24 ప్రజా జ్యోతి విద్యార్థులను వదిలి వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులపై ప్రత్యేక వాయిస్తామని, వసతిగృహ సంక్షేమ అధికారి భోగ మధుకర్ అన్నారు, గురువారం రోజు వసతి గృహంలో విద్యార్థి తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహానికి నూతన



భవన నిర్మాణం కల్పించాలని, తల్లితండ్రులు కోరినట్టు, ఆయన చెప్పారు, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, పిల్లల భవిష్యత్తు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, వసతి గృహ సంక్షేమ అధికారి భోగ మధుకర్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పోషకులు చౌదరి విలాస్, సంతోష్, గావత్రేష్ శేఖర్, కమలాకర్, సండే మంజుల, సండే అనిత తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయానికి గుండా మల్లేష్ పేరు పెట్టాలి

బెల్లంపల్లి, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి): బెల్లంపల్లి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయానికి కామ్రేడ్ గుండా మల్లేష్ పేరు



నామకరణం చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ.. కామ్రేడ్ గుండా మల్లేష్ పేదల పాలిటి పెన్నిధిగా మార్కెట్ వ్యాపారస్తులను ఎన్నో రకాలుగా ఆదుకున్నారన్నారు. పట్టణ కార్యదర్శి రాజామౌళి, దాస్, లక్ష్మీనారాయణ, మాణిక్యం, తదితరులు ఉన్నారు.

## పార్టీ మారని నాయకుకి దక్కిన గౌరవం ఎన్ని అడ్డంకులు వచ్చిన ఆనందరావు పటేల్ పై చేయి భైంసా మార్కెట్ కమీటీ ఛైర్మన్ గా ఆనంద్ రావ్ పటేల్

అక్టోబర్ 23 /10 /2024 ముధోల్( ప్రజాజోతి) కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, ముధోల్ నియెజవగాం లో కాంగ్రెస్ అంటేనే అనంద్ రావ్ పటేల్ పటేల్ అంటేనే కాంగ్రెస్ ఇది ముధోల్ ప్రజల మాట. పలుమార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి టికెట్ ఆశించినపట్టికి దక్కక పోయిన ,ఆయన పార్టీ నాయకత్వన్నీ సమర్థించారూ. పార్టీ ఆదేశాలను శిరోధార్యం గా భావించారు .కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా మార్కెట్ కమీటీ పదవీ ఆనంద్ రావు పటేల్ కు దక్కుతుంది అనుకంటే .నిన్న మొన్న కాంగ్రెస్ లో చేరిన నాయకులు ఆయనకు ఎన్నో అవరోధాలు అడ్డంకులు సృష్టించారూ ఆనంద్ రావ్ పటేల్ కు మార్కెట్ కమీటీ చైర్మన్ పదవి దక్కితే ఇక ఆటలు సాగవాని భావించి .ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన అధి నాయకత్వం అనంద్ రావ్ పటేల్ కె పగ్గాలు ఇచ్చి మార్కెట్ కమీటీ కుర్చీపై కూర్చో పెట్టింది .భైంసా మార్కెట్ కమీటీ చైర్మన్ గా అనంద్ రావ్ పటేల్ ను నియమిస్తూనాట్లు తెలియడం తో కాంగ్రెస్ పార్టీలో వర్గం ఓ అసంతృప్తి ఉన్నప్పటికీ, నియోజకవర్గము లో మాత్రం తానై వ్యహరించరూ ఆనంద్ రావు పటేల్ .ఈపాటికె రెండు వర్గాల లతో , ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలతో కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్ పార్టీకి,ఆనంద్ రావు పటేల్ కు పదవీ రావడంతో ఇక కాంగ్రెస్ పార్టీకి ,ఆనంద్ రావు పటేల్ కు పదవి రావడంతో ఇక కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేస్తారన్న ఆశా క్యాడర్లో నెలకొంది .రైతు బిడ్డకు మార్కెట్ పదవీ దక్కడం పట్ల రైతుల్లో ,అన్ని పార్టీల్లో సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు నియెయోజవర్గా ప్రజలు .



## దీగ్రస్ నియోజకవర్గ రాజకీయ పరిణామాలపై నాయకులతో ఎమ్మెల్యే మేఘా రెడ్డి సమాలోచనలు

వనపర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
మహారాష్ట్ర రాష్ట్రంలోని దీగ్రస్ నియోజకవర్గంలో జరగబోయే ఎమ్మెల్యే ఎన్నికల ప్రక్రియపై, అక్కడి రాజకీయ పరిస్థితులపై గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమాలోచనలు చేశారు. దీగ్రస్



నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా ఎంపికైన ఆయన గత రెండు రోజులుగా నియోజకవర్గ రాజకీయాలపై ఆరా తీస్తు పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు మాణిక్ రావు ఠాక్రే కుమారుడు రాహుల్ ఠాక్రె శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం ధార్వా నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులతో సమావేశమయ్యారు. రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు పూర్తిస్థాయిలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

## రైతు సదస్సు సన్నాహక సమావేశంలో పాల్గొన్న అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్

వనపర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
గోపాల్ పేట మండలంలో రైతాంగ ప్రజా నిరసన సదస్సు సన్నాహక సమావేశం గురువారం మండల పార్టీ అధ్యక్షులు బి బాలరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలుకాని హామీలు ఇచ్చి రైతులను నట్టేట



ముంచారని మిగతా వర్గాలకు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయడం లేదని ప్రజలు చాలా ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో రాష్ట్రములోనే మొట్టమొదటగా ప్రజల తరపున పోరాడడానికి మాజీ మంత్రి టి హరీష్ రావు ముఖ్య అతిథిగా వనపర్తిలో రైతాంగ ప్రజా నిరసన సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల కమిటీ ప్రతి గ్రామాన్ని సందర్శించి రైతులను ప్రజలను సన్నద్ధం చేసి సభ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురుమూర్తి యాదవ్, తిరుపతయ్య యాదవ్, చంద్రశేఖర్, మతీన్, మణ్యా నాయక్, వడ్డే గోపాల్, హార్య నాయక్, వద్దేమాన్ రవి, నాగరాజు, కాశినాథ్, జహంగీర్, బాల్ రెడ్డి, వేంకటేశ్వర రావు, గిరి పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం..

నాగర్ కర్నూల్, ప్రజా జ్యోతి 24 అక్టోబర్:
ఊరుకొండ మండల పరిధిలోని రాచాల గ్రామానికి చెందిన మాడుగుల రాజు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన అనంతరం కనిపించకపోవడంతో అతని భార్య కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరికైనా కనపడితే నాగర్ కర్నూల్ అగ్నిమాపక కేంద్రంలో లేదా 8712699373-8519914565 కు గాని సమాచారం ఇవ్వాలని ఫైర్ అధికారి కృష్ణమూర్తి తెలిపారు.



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

### మత్స్యకారులతో కలిసి చెరువులో చాప పిల్లల విడుదల

నాగర్ కర్నూల్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తద్వారా మత్స్యకారులు సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. గురువారం బల్మూరు మండలంలోని నల్లచెరువు తుమ్మన్పేట్, గోదాల్, కొత్తపల్లి గ్రామాల్లో ఉన్నటువంటి చెరువులలో మత్స్యశాఖ అధికారులతో పాటు నాయకులతో కలిసి చెరువుల్లో ఎమ్మెల్యే చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య శాఖ ఆధ్వర్యంలో 100% సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు . ముదిరాజ్ గంగపుత్ర సోదరులు కూడా ఈ యొక్క చేపల పెంపకం వాటి అమలుపై ప్రత్యేక దృష్టి సారించి ఈ యొక్క సబ్సిడీ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విడుదల చేసిన చేప పిల్లలను మత్స్యశాఖ సహకార సంఘాల సొసైటీ సభ్యులు విడిచిన చేప పిల్లలను సొసైటీల వారీగా విభేదాలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవాలి అని ఎమ్మెల్యే వివరించారు. అదేవిధంగా మండలంలోని అన్ని చెరువులలో చేప పిల్లలను విడుదల చేసి సంరక్షించే బాధ్యత కూడా సొసైటీలు ఆ శాఖ అధికారులు చూసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి రజిత మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి నాయకులు నర్సింగారావు కాశన్న యాదవ్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య అధికారులు ఎంపీడీవో రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



## దళితుల సమస్యలను పరిష్కరించాలి: కొమ్ము భరత్

నాగర్ కర్నూల్, ప్రజా జ్యోతి-అక్టోబర్ 24:
దళితుల సమస్యలను పరిష్కరించాలని డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. గురువారం తాడూరు మండల కేంద్రంలోని నెల్లుకుదురు గ్రామంలో డిహెచ్పిఎస్ కమిటీ వేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహం కూడలిలో ఆయన మాట్లాడుతూ దళిత వాడలు సమస్యలకు నిలయంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైన్స్ టెక్నాలజీ సాంకేతిక రంగాల్లో దేశం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఇంకా గ్రామీణ ప్రాంతాలలో దళితులను జంతువుల కంటె హీనంగా చూస్తున్నారని అంటరానితనం ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళిత వాడలలో సిసి రోడ్లు,కరెంటు,మంచినీరు ఈ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని 2 లక్షల రుణమాఫీ నేటికీ కాకా రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుందని ప్రభుత్వం పట్టించుకోవడంలేదని గాలి మాటలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ప్రజా పాలనాన్ని గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వం ఇప్పటికీ 45% పైగానే రైతాంగానికి రుణమాఫీ చేయలేదని రైతులపైన ఈ ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. డబల్ బెడ్ రూమ్లు గురించి ఊహించడం తప్ప ఇచ్చే పరిస్థితి లేదని, చాలామంది దళితులు బలహీనులు ఇండ్లు లేక గుడిసెలలో కాపురాలు చేస్తున్నారని అన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని,అనేక కుటుంబాలు పెరిగి రేషన్ కార్డు లేక వితంతులు,వృద్దులు, వికలాంగులు పెన్షన్లు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలు తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉషన్న,కృష్ణయ్య, నిరంజన్, నరసింహ, బాలయ్య శ్రీను,బాలస్వామి,బాల పీరు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణనే ధ్యేయంగా బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు

వనపర్తి, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
మహిళా, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దమందడి మండలంలో బాలల



పరిరక్షణ కమిటీలు సభ్యులను ఎన్నుకొనుటకు గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల రెవెన్యూ అధికారి ఎన్ సరస్వతి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల బాలల పరిరక్షణ కమిటీలను సమన్వయం చేసుకోవడం ఈ కమిటీ బాధ్యత అని అన్నారు. మండల పరిధిలోని బాలల పరిరక్షణకు కమిటీ పని చేస్తుందనీ తెలిపారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ప్రణాళికలు తయారు చేసుకోవడంలో సమస్యలపై అవగాహన పెంచడంలో, సమస్యల పరిష్కారంలో, మండల కమిటీ అవసరమైన శిక్షణను తోడ్పాటును అందిస్తుందని తెలియజేశారు. అలాగే గ్రామంలో 18 సంవత్సరాల వయసులోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాల వయసులోపు అబ్బాయిలకు వివాహం జరిపిస్తే అది బాల్య వివాహంగా పరిగణించబడుతుందనీ కావున బాల్య వివాహం జరుగుతుందని సమాచారం తెలిసినప్పుడు అట్టి సమాచారాన్ని పై అధికారులకు తెలియజేసి అట్టి బాల్య వివాహాన్ని నిలుపుదలకు కృషి చేయాలని అది ప్రతి ఒక్కరి బాధ్యత అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సద్గుణ మాట్లాడుతూ.. గ్రామ బాలల పరిరక్షణ కమిటీ వల్ల సాధ్యం కానీ అంశాలను మండల బాలల పరిరక్షణ కమిటీ పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. గ్రామ బాలల పరిరక్షణ కమిటీల పనితీరును పరిశీలిస్తూ వాటికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వాల్సి ఉంటుందనీ అన్నారు. గ్రామస్థాయిలో ముందుగా అంగన్వాడీ వర్కర్లకు తెలిసిన సమాచారాన్ని ఆ ఊరి పంచాయతీ సెక్రెటరీలకు, పై అధికారులకు తెలియజేస్తూ బాల్య వివాహం జరగకుండా ఉ ఒడేందుకు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పుష్ప, ఎస్సై యుగంధర్ రెడ్డి, ఎంఈఓ విష్ణు, మెడికల్ ఆఫీసర్ వీణ, ఐసిపిఎస్ కౌన్సిలర్ స్వరూప, సిహెచ్ఎల్ కేస్వర్కర్ బాలరాజు, జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం, కేజీబీవీ ఎస్ ఓ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్24:
నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి లెవెల్ -1, లెవెల్ -2 స్థాయిలో సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా అనుసరించాల్సిందే అన్నారు.
గురువారం జిల్లాలోని మద్దూరు మండలం రెనివట్ల, కోస్గి పట్టణ%శీ% కడంపల్లి శివార్లలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. లెవెల్ -1 స్థాయిలో నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయికి వెళ్లి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలన్నారు. బఫర్ జోన్ కింద ఉంటే ఆ జోన్ కు 30 మీటర్ల దూరంలో ఉన్న ప్లాట్లను రెగ్యులర్ చేయాలని, బఫర్ జోన్ పరిధిలోనే ఉన్న ప్లాట్లను మాత్రం తిరస్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక లెవెల్ -2 స్థాయిలో ఎంపీఓలు, ఎంపీడీవోలు అన్ని నిబంధనలను అనుసరిస్తూ ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లాలని ఆమె తెలిపారు. మద్దూరు మండలం రెనివట్ల లో 407, కోస్గి సమీపంలోని కడెంపల్లి శివారులో 57 పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కార%శీ% పై ఆమె సంబంధిత అధికారులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. వీలైనంత తొందరగా ఆయా దరఖాస్తుల ను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే



మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో ఎన్ని మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉందని ఎంపీడీవోలను అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో మద్దూర్, కోస్గి తహాసిల్దారులు మహేష్ గౌడ్, బక్క శ్రీనివాస్, ఎంపీడీవోలు నరసింహారెడ్డి,శ్రీధర్, ఆర్ఐ జనార్దన్, నీటిపారుదల శాఖ ఏఈ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు అండగా ఉంటాం

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

### అన్ని వసతులతో ఆర్ అండ్ ఆర్ కాలనీని నిర్మిస్తాం

నాగర్ కర్నూలు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, ముంపు గ్రామాల ప్రజలు ఎవరు అధైర్య పడొద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్





బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కొల్లాపూర్ మండలంలోని ఎర్రగుట్ట, బొల్లారం తండా, వడ్డే గుడిసెలు, అంజన్న గిరి, బోరబండ తండా, దూల్య నాయక్ తండా గ్రామాలు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న



గ్రామస్థులను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచనల మేరకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించి, గ్రామస్తులతో కలిసి ముంపు ప్రాంతాలను పర్యటించి సమస్యలను కలెక్టర్ గుర్తించారు.
ముంపుకు గురవుతున్న ఆయా గ్రామాల ప్రజల అవసరాలు, పునరావాసానికి కావలసిన సదుపాయాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ముంపు గ్రామాల ప్రజలకు ప్రభుత్వం తరఫున అన్ని సదుపాయాలు కల్పించి మంచి ఆర్ అండ్ ఆర్ కాలనీని నిర్మించి, ఆ కాలనీలో ప్రభుత్వ పాఠశాల, ప్రాథమిక ఆసుపత్రి, విశాలమైన సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలతోపాటు ప్రజలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, అందుకు మంత్రివర్యులతో పాటు, జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో నిర్వాసితులకు అండగా ఉంటామని కలెక్టర్ ఈ సందర్భంగా గ్రామస్తులకు వివరించారు. గ్రామస్తులు తమకు ఇల్లు కట్టుకునేందుకు నివాసస్థల లకుకు పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, ముంపులో కోల్పోయిన భూములకు భూములు ఇచ్చే విధంగా చూడాలని రైతులు, గ్రామస్తులు కలెక్టర్ కు విన్నవించుకున్నారు. 125, 176 సర్వేనెంబర్ రైతులకు తగిన పరిహారం చెల్లించాలని రైతులు కలెక్టర్ ను కోరారు. ఎర్రగట్టు, బొల్లారం లో గ్రామంలో ఫారెస్ట్ అధికారులతో కలిసి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫారెస్ట్ భూమి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 64 కుటుంబాలు నివసిస్తున్నారని, ఇండ్ల నిర్మాణాన్ని ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని, ఈ సందర్భంగా కలెక్టర్కు పలువురు గ్రామస్తులు తెలియజేశారు. బోరబండ తండా గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 125,176 భూముల కు సంబంధించిన రైతులకు పరిహారం ఆర్ అండ్ ఆర్ కాలనీకి షిఫ్టింగ్ కావాలని గ్రామస్తులకు కలెక్టర్ తెలియజేశారు.
అంత ముందు తమ గ్రామానికి సందర్శించి వచ్చిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను ఆయా గ్రామాల ప్రజలు పుష్ప గుచ్ఛం, శాలువాతో సత్కరించారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో యాదగిరి, తహసిల్దార్, వివిధ శాఖల అధికారులు కొల్లాపూర్ మాజీ జెడ్పిటిసి హనుమంతు నాయక్, ఆయా ముంపు గ్రామాలకు సంబంధించిన ప్రజలు తదితరులు ఉన్నారు.

## మైనర్ బాలిక మృతి

### బాలిక మృతి చెందడానికి గల కారణం?

### ఎందుకు ఆత్మహత్య చేసుకునది?

గద్వాల్( ప్రజాజ్యోతి) అక్టోబర్ 24:
వివరాల్లోకి వెళ్ళినట్లయితే జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వర గ్రామానికి చెందిన మైనర్ బాలిక రాజేశ్వరి కర్నూల్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నటువంటి మైనర్ బాలిక వడ్డెర కులానికి చెందిన రాజేశ్వరి వయసు16సంవత్సరాలు గత కొన్ని రోజుల క్రితం అక్రమంగా దొంగతనం కేసు మోపడం వల్ల పోలీసులు పోలీస్ స్టేషన్ కు పిలిపించడంతో భయోందోళనకు గురై ఆత్మహత్యాయత్నం చేయగా గత కొన్ని రోజుల నుండి చికిత్స పొందుతూ గురువారం



రోజున12:30 నీ"కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించడం జరిగింది. అసలు అమ్మాయి ఎందుకు చనిపోవాల్సి వచ్చింది?అంటే బండ్ల రాజశేఖర్ రెడ్డి ఇంట్లో మైనర్ బాలిక పనిచేస్తూ ఉండేది ఆ అమ్మాయిని పనిలో పెట్టుకోవడమే కాకుండా ఆ అమ్మాయి మీద లేనిపోని నిందలు వేసి బంగారు పోయిందంటూ కేసు పెట్టడంతో.ఎస్సై ఆమెను పిలిపియడం ద్వారా ఆ అమ్మాయి భయాందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్టుగా వారి యొక్క తల్లిదండ్రులు తెలపడం జరిగింది. చేయని నేరానికి రెండు నెలల క్రితం బంగారు పోయిందని చెప్పి మళ్లీ దొరికిందని చెప్పి ఇంటికి పంపించి పది రోజుల క్రితం మళ్లీ దొంగతనం జరిగింది అని చెప్పి అక్రమంగా కేసు మోపిన బండ్ల రాజశేఖర్ రెడ్డి పై వెంటనే చర్యలు తీసుకొని హత్య కేసు నమోదు చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. దొంగతనం జరిగిందని చెప్పడం.మళ్లీ దొరికిందని చెప్పడం మళ్లీ దొంగతనం అయిందని ఇలా ఎన్ని విధాలుగా నాటకాలు ఆడుతున్నారంటే అసలు దొరికింది అనడం పోయింది అనడం అది నిజమా కాదా ఎలా జరిగింది అన్న దానిమీద ఎస్ఐ కచ్చితంగా ఎంక్వయిరీ చేయాలి ఎలాంటి ఎంక్వయిరీ చేయకుండా కేసు పెట్టడం అనేది చాలా మూర్ఖత్వంగా ఉన్నాది. మా అమ్మాయి చావుకు కారణమైనటువంటి బండ్ల రాజశేఖర్ రెడ్డి. అధికారము మరియు డబ్బు అండదండలతో చట్టంకు తప్పించుకుని తిరుగుతున్న ఇట్లాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎస్ఎఫ్ఐ మహిళా సమాఖ్య సమావేశాన్ని జయప్రదం చేయాలి

### -జిల్లా అధ్యక్షురాలు వేంకటమ్మ

నాగర్ కర్నూల్ (టౌన్)ప్రజా జ్యోతి-అక్టోబర్ 24:
ఈ నెల 26న నిర్వహించే భారత జాతీయ మహిళా సమాఖ్య,ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.వెంకటమ్మ, ఆర్.ఇందిరమ్మలు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ఎన్డీఏ (బిజెపి) ప్రభుత్వం మహిళలపై చిన్నచూపు చూస్తుందని మహిళలు కట్టెల పొయ్యి మీద వండితే కళ్ళలో నీరు కారుతోందని మహిళలకు ఉచిత సిలిండర్ల సరఫరా ఎంతవరకు జరగలేదని మహిళలపై హత్యాచారాలు, హత్యలు,గ్యాంగ్ రేపులు, యాసిడ్ దాడులు,నిత్యం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందే



తప్ప చట్టాలను చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని అన్నారు. మహిళలు,విద్యార్థులు ఇంటి నుండి బయటికి వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉందని కేంద్ర ప్రభుత్వం తక్షణమే మహిళలపై దాడులను అరికట్టాలని,మహిళకు రక్షణ కల్పించాలని, మహిళలకు ఉద్యోగ రిజర్వేషన్లను పెంచాలని, మహిళలకు ప్రవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## చట్ట వ్యతిరేక కార్య కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి కఠిన శిక్షలు

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని**

వనపర్తి టౌన్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
పౌరులు సమాజంలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని సూచించారు. మైనర్లకు బాల్యవివాహాలు చేయరాదని వివరించారు. పిల్లల చేత పనులు చేయించరాదని వివరించారు. చట్టాన్ని



అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటు చేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకొని సన్మార్గంలో పయనించాలని వివరించారు. లోక్ అదాలత్ లో ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అర్హులు అయిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ.. మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్గొనబోమని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లలను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ సదస్సులో సఖి కేంద్రం ని కార్యనిర్వాహకురాలు ఎం కవిత న్యాయవాదులు నరేందర్ బాబు భరణి, కళాశాల ప్రధానాచార్యులు విజయ్ కుమార్, కళాశాల నిర్వహకురాలు స్వప్న, అధ్యాపకులు భాను, అశోక్ సాగర్, శివరాజ్, శేఖర్ గౌడ్, రమేష్ నాయక్, రాములు, శివ, కృష్ణయ్య మరియు లోకదాలత్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైన సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థినులు

ప్రిన్సిపాల్ సరిత.



**రాయపర్తి మండలం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో 8వ తరగతి బి సెక్షన్లు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలు జి. రోహిత టి. స్వాతి లు రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు వరంగల్ జిల్లా పాఠశాలల నుండి డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ ఇండియా నిర్వహించిన పోటీలలో ఎంపిక అయినట్లు తెలిపారు. విద్యార్థినిలు ఈనెల 26వ తేదీన రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్ళనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థి విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి మండలం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో బొమ్మెర కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా,గురువారం రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, రేపటి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య , ఆకుల సమ్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా బిజెపి సభ్యత్వాలు

* మహిళా మోర్చా ద్వారా సభ్యత్వ నమోదు క్యాంపు



**వరంగల్ సిటీ,అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గురువారం వరంగల్ జిల్లా సభ్యత్వ నమోదు సంయుక్త మోర్చాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ మరియు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందీశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో ప్రజలు నరేంద్ర మోడీ పాలనకు మద్దతు పలుకుతూ సుమారు 500 మంది సభ్యత్వం పొందారన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 66వేల మంది స్వచ్ఛందంగా సభ్యత్వం పొందడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సభ్యత్వ జిల్లా ప్రముఖ్ కుసుమ సతీష్, సరిత, కల్పన సుమతీ, సుజాత, దేవిక, అపర్ణ, శర్య, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.


## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**రాయపర్తి మండలం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం పెరికేడ్ గుంటూరు పల్లి గ్రామంలో పెద్దబ్బాయినీ వారి ఇంటి వద్ద గురువారం పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావుఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పులో బిజెపి నేతల ఘర్ వాపసి

**వరంగల్ సిటీ, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వివిధ కారణాలవల్ల బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలు తిరిగి సొంతకూటికి చేరుకుంటున్నారు. బీజేపీ నుండి కాంగ్రెస్ లో చేరిన ఓదెలు వీరన్న కాంగ్రెస్ పార్టీలో సరైన గుర్తింపు లేక ఎంతో మనోవేదనకి గురై అక్కడి సంస్కృతి నచ్చక తల్లిలాంటి బిజెపి పార్టీకి సేవ చేయాలనే ఆలోచనతో తిరిగి బీజేపీ పార్టీలో 33వ డివిజన్ అధ్యక్షులు ముద్ధసాని కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ చేతుల మీదుగా గురువారం బీజేపీ పార్టీలో చేరి సభ్యత్వం పొందాడు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ అనుకోని పరిస్థితుల వల్ల బిజెపి నుండి ఇతర పార్టీలలోకి వెళ్లిన నాయకులు తిరిగి భాజాపాలోకి రావాలని కోరారు. వారికి సరైన గుర్తింపు బీజేపీ లోనే లభిస్తుందని తెలిపారు.



# బ్యాంక్‌పై నిరాధారణ ఆరోపణలు చేస్తే చర్యలు తీసుకుంటాం

* బాకీ ఉన్న గ్రూపుకు లోన్స్ ఇవ్వలేము
* విలేకరుల సమావేశంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్





**ఆత్మకూరు, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి):** బ్యాంక్ పై నిరాధారణ ఆరోపణలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగమల్లేశ్వర్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలోని యూనియన్ బ్యాంక్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొద్దీ రోజులుగా కొందరు కావాలని బ్యాంక్ పై ఎలాంటి ఆధారాలు లేకుండా పలు ఆరోపణలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అలాంటి వ్యక్తుల పై బ్యాంక్ కు సంబందించిన లీగల్ సెల్ నుండి నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సంఘటనకు సంబందించిన వివరాలు తెలుపుతూ.. గ్రామంలోని ఒక మహిళా స్వయం సహాయక సంఘం బ్యాంక్ కి లోన్ బాకీ ఉంది. ఆ సంఘంలో అధ్యక్షురాలు లోన్ బాకీ ఉన్నట్లు సభ్యులు బ్యాంక్ అధికారులకు చెప్పారు. సదరు సభ్యురాలుకు సంబందించిన కుటుంబ సభ్యులు ఒకరు వచ్చి లోన్ బాకీ ఉండగానే మళ్ళి తిరిగి లోన్ ఇవ్వాలని అడిగినట్లు తెలిపారు. ఆ విధంగా సంఘంలో ఒక్కరు బాకీ ఉన్నప్పటికీ మొత్తం సంఘానికి లోన్ ఇవ్వటం కుదరదని వారికి తెలిపినట్లు చెప్పారు. ఆ సంఘానికి 8 లక్షల లోన్ ఇచ్చాము. అందులో 6.30 లక్షల రూపాయలు చెల్లించారు. ఇంకా లక్ష 1.70 డెబ్బై వేలు బాకీ ఉన్నట్లు చెప్పారు. ఆ సంఘం ఎన్పీఏ లో ఉన్నట్లు చెప్పారు. ఆ బాకీ అమౌంట్ పే చేయకుండా తిరిగి లోన్ ఇవ్వలేమని చెప్పారు. ఆ ఒక్క సభ్యురాలు కారణంగా సక్రమంగా లోన్ చెల్లించిన సంఘం లోని సభ్యులంతా ఇబ్బంది పడుతున్నారు. ఈ సభ్యురాలు కారణంగా వారికి ప్రభుత్వం నుండి వచ్చే పావలా వడ్డీ వచ్చే అవకాశం లేదని చెప్పారు. రెగ్యులర్ పేమెంట్ చేసే గ్రూపులకు ఎలాంటి అభ్యంతరం లేకుండా రుణాలు ఇస్తున్నాము. మా బ్రాంచి పని తీరు సీఏ లకు పూర్తిగా తెలుస్తుందన్నారు. ఆ సంఘటనను దృష్టిలో ఉంచుకొని కొందరు కావాలని బ్రాంచి పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఎడ్యుకేషన్ లోన్స్ రీ పేమెంట్ కోసం ఇబ్బంది పెడుతున్నట్లు చెపుతున్నారు. ఇప్పటి వరకు ఎడ్యుకేషన్ లోన్స్ కేవలం ముగ్గురు విద్యార్థులకు మాత్రమే ఇవ్వటం జరిగింది. వారు లోన్ పేమెంట్ చేసే టైం ఇంకా రాలేదు. విద్యార్థులు ఇంకా స్టడీ పీరియడ్ లోనే ఉన్నట్లు చెప్పారు. ఇంకా రెండు సంవత్సరాల తరువాత పేమెంట్ స్టార్ట్ అవుందని తెలిపారు. బ్రాంచిలో ఎలాంటి బ్రోకర్లకు స్థానం లేదని చెప్పారు. ఎవరైన రైతులు నేరుగా బ్రాంచికి వచ్చి లోన్ పొందుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి 6.97 కోట్ల రుణ మాఫీ వచ్చినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం నుండి వచ్చిన టార్గెట్ పూర్తీ చేస్తూ ఖాతాదారులకు సర్వీస్ ఇస్తున్నట్లు తెలిపారు. రుణ మాఫీ అయిన ప్రతి రైతుకు కొత్త లోన్ లు ఇచ్చినట్లు తెలిపారు. బ్రాంచి అందిస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ బ్రాంచి అవార్డు అందుకున్నట్లు మేనేజర్ తెలిపారు.

# మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయండి



*మల్యాల బాల్ నర్సయ్య

**బచ్చన్నపేట అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా కాకుండా రాజకీయంగా చేయడంలో మాలలకు అన్యాయం జరుగుతుందని అందుకు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ చేపడుతున్న మాలల మహా పాదయాత్రను జయప్రదం చేయాలని జనగామ జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల బాల్ నర్సయ్య అన్నారు. గురువారం బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల మాల మహానాడు కన్వీనర్ తమ్మడి మహేందర్ తొ కలిసి పాదయాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నేడు భద్రాచలం నుండి మాలకు జరుగుతున్నటువంటి అన్యాయం మీద ప్రచారం చేస్తూ హైదరాబాద్ వరకు 38 రోజులు 1000 కిలోమీటర్లు 16 జిల్లాలు 35 నియోజకవర్గాలు మీదుగా పాదయాత్ర జరుగుతుందని చివరగా హైదరాబాదులో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు అందుకు మాలలు. అంబేద్కర్ సంఘాలు. విద్యార్థి సంఘాలు. మేధావి వర్గం అందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తమ్మడి శీను. సుద్దాల యాదగిరి. మల్యాల సురేష్. తమ్మడి శ్రీకాంత్. లలిత ఉన్నారు.

## కొలను పెల్లిలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి మండలం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి.** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం,కోలన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాడబోయిన మల్లయ్య,గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించినమండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రేంటలా గోవర్ధన్ రెడ్డి,మచ్చ నీలయ్య,ఊళ్లేంగుల సర్సయ్య, నర్సింహా మూర్తి,ఐరెడ్డి ఎల్లా రెడ్డి,చిర్ర మల్లయ్య, సుదర్శన్,అనిల్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు సేవచేయటం అభినందనీయం

– జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి




**మరిపెడ,అక్టోబర్24 (ప్రజా జ్యోతి)**సాయం చేసేవారు చాలామంది ఉంటారు కానీ సేవ చేసేవారుమాత్రంముందుకు రారని అలాంటి సేవ జన వికాస వారు చేయటంఅభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్మయుగంధర్ రెడ్డి అన్నారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక జన వికాస స్వచ్ఛంద సేవసంస్థ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలోఅనాధలకు వృద్ధులకు దివ్యాంగులకు బట్టలు నిత్యం అవసర సరుకులు బియ్యం 30 మందికి.పంపిణీ చేశారు.ఈ పంపిణీ కార్యక్రమందంతాలపల్లి జన వికాస స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ కందునూరి సుకన్య ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులను పిల్లలను వదిలేస్తున్న నేటి రోజుల్లో కొడుకులు బిడ్డలు లేని అనాధలందరిని హక్కుల చేర్చుకొని వారిని కంటికి రెప్పలా కాపాడుతూ సేవ చేస్తున్నబాలవికాసవారికి వారంతా రుణపడి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ సుకన్య మాట్లాడుతూ సంవత్సరంకు ఒకసారి వారందరిని ఒక చోటకు చేర్చి వారి సాధక బాధలు అర్థం చేసుకొని వారికి కావలసిన వస్తువులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిత్యవసర సరుకులు బట్టలు దుప్పట్లు 25 కేజీల బియ్యం పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, లంచ్ బాక్స్ లు పంపిణీ చేసినట్లు ఆమె వివరించారు. దీనికి దాతల సహకారంతో స్వచ్ఛందంగా మా వాలంటీర్స్ సేవ చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ఏజెన్సీ ప్రాపరేటర్ ఉప్పల కృష్ణమూర్తి సీత మహాలక్ష్మి, ఉప్పల సత్యం కృష్ణవేణి, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు ఉప్పల నాగేశ్వరరావు మాధవి లత,వంగవీటి భద్రయ్య సుభద్ర శ్రీదేవి, సంస్థ మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర,రాయల రవి , గుగులోతు నీలా, బాలవికాస స్వచ్ఛంద సంస్థ కో-కోఆర్డినేటర్లు, జుజ్జూరి ఉపేంద్ర డోనికెన ఉపేంద్ర, వరలక్ష్మి,ఆర్ ఉష, కే సమ్మక్క,ఏ ప్రమీల, ఏ విజయ,వై రాజేశ్వరి, వై స్వాతి,యు. భారతమ్మ,టీ లలిత,కే పుష్ప,ఎం వినోద,ఏ ఉష,టి కళమ్మ,జై కేదార తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సారయ్యకు ఆహ్వానం అందజేత



**వరంగల్ సిటీ, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** దీపావళి నరక చతుర్దశి పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 30న ఉర్సు గుట్ట కుడా మైదానంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నరకాసుర వధకు అన్ని రకాల ఏర్పాట్లు చేయుచున్నారు. గురువారం ఉత్సవ కన్వీనర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యను కలసి ఉత్సవాలకు అతిథిగా రావాల్సిందిగా ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా సారయ్యకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ కార్యదర్శి శతపతి శ్యామల రావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, కార్య నిర్వాహక కార్యదర్శి వనం కుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, సభ్యులు అన్న కుమారస్వామి, మరుపల్ల శివ, దాసరి రాజు లు ఉన్నారు.

# మిర్చి పంట క్షేత్ర సందర్శన



**గార్ల, అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)** గార్ల మండలం రాంపురం శివారు పుల్లిగుట్ల తండా లో మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు మిర్చి పంట క్షేత్ర సందర్శన చేపట్టి రైతులకు తెగుళ్ల నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.. రైతులు మిర్చి పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తెగుళ్ల నివారణ మరియు మేలైన యాజమాన్య పద్ధతులు అవాలంభించడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చునని.. ప్రస్తుతం మిర్చి పంటలో కొమ్మకుళ్ళు తెగులు వ్యాప్తి గుర్తించడం జరిగినదని దీని నివారణకు అజాక్సస్ట్రోబిన్ కు టెబుకొనాజోలు అనే మిశ్రమ మందును 250 మిల్లి లీటర్లు ఎకరానికి లేదా క్లోరోతలోనిల్ మరియు డైఫెనాకొనాజోలు అనే మిశ్రమ మందును 400 మిల్లీ లీటర్లు లేదా అజాక్సిస్ట్రోబిన్ కి డైఫెనాకానాజోలు అనే మిశ్రమ మందును 200 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారీ చేయాలని కొమ్మ కుళ్ళు ను నివారించుకొంటే మొక్క ఏపుగా పెరుగుతుందని అదేవిధంగా పై ముడత కింది ముడతల నివారణకు డైఫెంతయరోన్ అనే మందును వేపనూనె తో కలిపి పిచికారీ చేసుకోవాలని జిగురు పూసిన పసుపు.. తెలుపు... నీలి రంగు అట్టలను తోటలో అమర్చుకోవడం ద్వారా రసం పిల్చే పురుగులను సమర్థవంతంగా అరికట్టవచ్చునని తెలపడమైనది.

## జత్రం తండాలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి మండలం అక్టోబర్ 24 ప్రజా జ్యోతి:** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.రాయపర్తి మండలం, జెతురాం తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ చందు నాయక్ గత కొద్ది రోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతు మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించినా బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మండల నాయకులు:-మాచర్ల ప్రభాకర్, రేంటలా గోవర్ధన్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి,మచ్చ నీలయ్య,కొతి వీరన్న,మచ్చ రమేష్, గారే బిక్షపతి,గుగులోత్ విజయ్ నాయక్,ఊళ్లేంగుల సర్సయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, నర్సింహా మూర్తి, ఐరెడ్డి ఎల్లా రెడ్డి,చిర్ర మల్లయ్య,యాకుబ్, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్




**వరంగల్ సిటీ, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య దినోత్సవం - 2025 కి ప్రత్యేక అతిథిగా ఉత్తమ సర్పంచ్ లను ఆహ్వానించుట కోసం ప్రతిపాదనలు మార్గదర్శకాలు పంపించుటకై గురువారం న్యూఢిల్లీ నుండి భారత ప్రభుత్వ కార్యదర్శి వి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడమైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి కల్పన పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హర్ ఘర్ జల్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, మిషన్ ఇంద్ర ధనుష్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, ప్రధానమంత్రి మాతృ వందన యోజన, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన, ప్రధానమంత్రి పోషణ యోజన, రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు పథకంలో లబ్ధిదారులు లబ్ధి పొంది వారి జీవన విధానంతో పాటు ప్రతి గ్రామం ఏవిధంగా అభివృద్ధికి చెరువులో ఉన్నాయో వాటిని గురించి ప్రతి జిల్లా నుండి రెండు గ్రామాలను ఎంపిక చేసి నవంబర్ 30 లోగా నివేదికలు పంపాలని సూచించడమైనది. వీడియో కాన్ఫరెన్స్ అనంతరము జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అభివృద్ధి చెందిన రెండు గ్రామ పంచాయితీలను ఎంపిక చేసి నిర్ణీత గడువులోపు నివేదికలు సమర్పించాలని జిల్లా పంచాయతీ అధికారి కల్పన ఆదేశించారు.

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

**మహాముత్తారం,అక్టోబర్ 24.** ప్రజాజ్యోతి మండల కేంద్రానికి చెందిన పుట్టల అనసూర్య రామయ్యల కుమారుడు పుట్టల విష్ణువర్ధన్ మహాదేవపూర్ లోని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీ చదువుతున్నారు. కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో నిర్వహించిన కబడ్డీ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచినందుకు విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 29 నుండి నవంబర్ 3 వ తారీకు వరకు జరిగే పోటీలో చెన్నైలోని ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీలో జరిగే పోటీలో పాల్గొన్నట్లు శిక్షకుడు పక్కల రాజబాబు తెలిపారు.

## రక్తదానం చేయడం అభినందనీయం

కొండమల్లేపల్లి,అక్టోబర్ 24, ప్రజా జ్యోతి:
పోలీసుల అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో రక్తదానం శిబిరాన్ని గురువారం దేవరకొండ లో ఏర్పాటు



చేయడం జరిగింది. నేరేడుగొమ్ము మండలానికి చెందిన నాగటి హరీష్ కుంభం రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. వీరిని నేరేడుగొమ్ము ఎస్సై సతీష్ మరియు చందంపేట ఎస్సై సతీష్ అభినందించారు. యువకులు సమాజానికి మంచి జరిగే కార్యక్రమంలో విధిగా పాల్గొన్నారని వారు అన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ని అప్పగించిన ఎస్ఐ చలిగంటి నరేష్

గరిడేపల్లి అక్టోబర్ 24(ప్రజా జ్యోతి):
పోగొట్టుకున్న మొబైల్ ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో కనిపెట్టి బాధితుడికి అప్పగించిన ఎస్ఐ చలిగంటి నరేష్. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం శీతల తండాకి చెందిన గుగులోతు శంకర్ నెల రోజుల క్రితం మొబైల్ ని పోగొట్టుకునట్లు ఫిర్యాదు చేసాడని,అట్టి మొబైల్ ని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి బాధితుడికి అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు.తన పోయినా మొబైల్ ఫోన్ ని అప్పజెప్పినందుకు ఎస్ఐ నరేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఫోన్ ఆచూకి కోసం కృషి చేసిన కానిస్టేబుల్ ప్రవీణ్ ని ఎస్ఐ అభినందించారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి మీట్ యువర్ యస్పి కార్యక్రమం

– నేడు చింతపల్లి పోలీస్ స్టేషన్ లో అందుబాటులో
జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

ప్రజా జ్యోతి ప్రతినిధి, నల్లగొండ:
ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా శుక్రవారం చింతపల్లి పోలీసు స్టేషన్ లో ఉదయం 11.00 గంటలకు మీట్ యువర్ యస్పి



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితుల ఫిర్యాదులను పోలీసు స్టేషన్ లోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యల పై నేరుగా కలిసి దరఖాస్తులు అందజేసి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

## అమరవీరుల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

ఎస్పీ శరత్ చంద్ర పవర్
కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి పరామర్శ

ప్రజా జ్యోతి ప్రతినిధి నల్లగొండ:
పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లపుడూ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ అన్నారు.18 ఆగస్టు 2006 సంవత్సరంలో ఆత్మకూరు



యం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ నక్సలైట్ల దాడిలో మరణించిన ఏఎస్ఐ ఎండి. సుల్తాన్ మోహినోద్దిన్ కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా విది నిర్వహణలో 15 మంది సంఘ విద్రహా శక్తులతో పోరాడి అమరులయ్యారని, వారందరి త్యాగ ఫలితంగా నేడు ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నామని,వారి త్యాగాలు మరువలేని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉ ంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గ వెంట ఎస్బి డిఎస్పి రమేష్, అడ్మిన్ ఆర్ఐ సంతోష్, పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరున్నారు.

## మదనాపురం అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

చింతపల్లి అక్టోబర్ 24( ప్రజాజ్యోతి)
చింతపల్లి మండలంలోని మదనాపురం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో



గురువారం అక్షరాభ్యాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ సుగుణ చేతులమీదుగా కరిష్మ కుమారుడైన అమీర్ కి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుగుణ మాట్లాడుతూ తల్లులకు ప్రాథమిక పూర్వ విద్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాలలో పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కేంద్రాలలో అహ్లాదకారంగా ఆటపాటలతో చక్కటి విద్యను అందిస్తారని గ్రామంలో ఉన్న చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మమత ఆయా మంజుల,పిల్లలు, గర్భిణీలు పాల్గొన్నారు.

# విశేషంగా స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి సుప్రభాత సేవ

అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీషుడి నిత్యకళ్యాణ మహోత్సవం
వైభవోపేతంగా సాగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 24(ప్రజా జ్యోతి)
5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు




వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.
జగదేక సార్వభౌముడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రతి తిరుప్పావడ సేవ జరుగుతుంది. సృష్టిలోని సకల ప్రాణికోటికి ఆహారం లభించేందుకు, శ్రీ స్వామి వారికి 450 కిలోల అన్న ప్రసాదాన్ని, పులిహోర, లడ్డు, వడ తదితర పిండి వంటలను నివేదన చేసి అర్చక స్వాములు వేదోక్తముగా మంగళ హారతులు సమర్పించారు. 10:30 నుండి 12:00 వరకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరితవజ్రాభరణాలతో,సుగంధభరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరిలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ



ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్ర దీపాల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు అర్చక స్వాములు వేదమంత్రాలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళ హారతులు సమర్పించారు భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

శ్రీ క్రోధి నామ సంవత్సరం,దక్షిణాయణం,శరత్ ఋతువు, ఆశ్వీయుజ మాసం,కృష్ణ పక్షము,అష్టమి,కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోప్పష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.



## ఘనంగా దర్గా హజ్రత్ గఫ్ఫార్ ఖాద్రి రూహి బియాబాని గంధం ఊరేగింపు

భువనగిరి,అక్టోబర్ 24(ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణంలోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద గల దర్గా,హజరత్ గఫ్ఫార్ ఖాద్రీ ఊర్ఫ్ బియబాని 45వ ఉర్సు ఉ





త్సవాలు ప్రారంభమైనవి. సాయంత్రం 6,గంటలకు ఖాజి మోహల్ల దర్గా సజ్జద నషీన్ ఆంజద్ బియాబానీ ఇంటి వద్ద నుంచి భక్తి శ్రద్ద లతో గంధం ఊరేగింపు డబ్బు,వాయి ద్యాలతో రఫాయి,ఫఖీర్ విన్యాసాలతో నాతే షరీఫ్ పఠిస్తు,ప్రారంభమై సమద్, చౌరస్తా జలీల్ పుర మీదుగా, హైదరాబాద్ చౌరస్తా నుంచి ఈద్గాలోని దర్గా వరకు కొనసాగింది.అనంతరం దర్గా వద్ద పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థన చేశారు.రాత్రి 8 గంటలకు,సజ్జాద నషిన్ ఇంటి వద్ద అన్నదాన కార్యక్రమం అనంతరం ఖవ్వాలి,ప్రోగ్రాం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎండీ అబ్దుల్ సమీ ఎండీఅఫ్జల్ బియాబాని ఎండీ ఇఫ్తేఖార్, వక్ఫ్ ప్రొటెక్షన్ కమెటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్,జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు శానూర్ నాయకులు జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి ని విమర్శించే అర్హత కిషోర్ కు లేదు

తెలంగాణ కోసం పదవి త్యాగం చేసిన నాయకుడు కోమటిరెడ్డి
తొమ్మిదిన్నరఏళ్లలో మూసిని ఎందుకు శుద్ధి చేయలేదు
ముడుపులు తీసుకున్నది మీరు... మూసి ప్రక్షాళన చేస్తున్నది మేము
గాదరి కిషోర్ కుమార్ మంత్రికి క్షమాపణ చెప్పకపోతే నియోజకవర్గంలో తిరగనియం
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్

తుంగతుర్తి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి) :
ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నీ విమర్శించే స్థాయి గాదరి కిషోర్ కుమార్ కు లేదని,





బే షరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాడు ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసి పోరాడిన నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కిషోర్ కుమార్ తన స్థాయిని మరిచి దుర్భ పదజాలంతో మాట్లాడడం సమంజసం కాదన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని లూటి చేశారే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి చేయలేదని విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కిషోర్ కుమార్ హయాంలో జరిగిన గొర్ల పంపిణీ, దళిత బంధు,వంటి అవినీతిని మొత్తం వెలికి తీస్తామని అన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్.. మూసిని ఎందుకు శుద్ధి చేయలేదో ప్రజలకు తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలో మూసి ప్రక్షాళనకు విడుదల చేసిన వేల కోట్ల నిధులను ఏం చేశారో చెప్పాలని అన్నారు. మూసి ప్రక్షాళనకు ముడుపులు తీసుకున్నది మీరు.. ప్రక్షాళన చేస్తున్నది మేము అని అన్నారు.ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టగడుపుల అనుఖ్ ,కలకోట్ల మల్లేష్, కటకం వెంకటేశ్వర్లు,బొంకూరి నాగయ్య, జనార్ధన్, మాచర్ల అనిల్, మధు, సుమన్,రమేష్ ,శ్రీను,జటంగి లింగయ్య, అవిలయ్య, భూక్య మధు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

ప్రజా జ్యోతి ప్రతినిధి నల్లగొండ
రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా



పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్త దాన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసులతో పాటు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సుమారు 300 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని తెలిపారు. యువత రక్తదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అలాంటి వారిని ఆదుకొని ప్రాణ దాతలు కావాలి అన్నారు.పోలీసు శాఖ సమాజ భద్రతే కాకుండా సమాజ సేవ చేయుటకు కూడా ముందు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫౌండేషన్ తరపునా వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్బి డి.ఎస్పి రమేష్, నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, ఎస్బి సిఐ రాఘవరావు,1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టు టౌన్ సిఐ డానియల్, శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి,ఆర్ఐలు సంతోష్, శ్రీను, సూరప్ప నాయుడు,యస్ఐలు,సిబ్బంది యువత పాల్గొన్నారు.

## నష్ట పోయిన ప్రతీ రైతుకు పరిహారం చెల్లిస్తాము :ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

వేములపల్లి, మాడ్గుల పల్లి మండలాలలో అధికారులతో కలిసి నేల కొరిగిన పొలాలు పరిశీలన

మిర్యాలగూడ, అక్టోబర్ 24,( ప్రజా జ్యోతి ): నష్టపోయిన ప్రతి రైతుకు తాము అండగా ఉండి పరిహారమందేలా చేస్తానని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి, మాడుగుల పల్లి మండలాలలో అకాల వర్షానికి నేలకొరిగిన పంట పొలాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తమ గోడును ఎమ్మెల్యేకు విన్నవించారు.





ఆరుగాలం అనేక వ్యయ ప్రయాసలకు కోర్చి పండించిన పంట చేతి కంది వచ్చేవేళ అకాల వర్షం పడటంతో పంట అంతా నేలకొరిగి బురదలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ఆవేదనతో చెల్లించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి కి వీడియో కాల్ ద్వారా మాట్లాడి,జరిగిన పంట నష్టాన్ని చూపించారు.నష్టపోయిన ప్రతీ రైతుకు న్యాయం జరిగే విధంగా నష్టం అంచనా వేసి వారికి తగిన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అధైర్య పడవద్దు అన్నారు.నష్టం జరిగిన ప్రతీ రైతుకి తాను అండగా ఉండి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.రైతులు కష్టాల్లో ఉన్నారు అంటే ఎక్కడిదాకా నైనా వెళ్ళడానికి తాను సిద్ధంగా ఉన్నానని అని రైతులకు ధైర్యం చెప్పారు. నష్టపోయిన ప్రతీ ఒక్క రైతు వివరాలు సేకరించి ఉన్నత అధికారులకు తెలియజేయాలని తనతోపాటు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ దేవ్ సింగ్, మండల వ్యవసాయ, రెవిన్యూ అధికారులు, కాంగ్రెస్ నాయకులు,బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బిసి జెఏసి ఛైర్మెన్ గా ఎన్నికైన పెండెం ధనుంజయ నేత

ప్రజా జ్యోతి ప్రతినిధి నల్లగొండ:
ఉమ్మడి నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ గా పెండం ధనంజయ నేత ను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నియమించారు. హైదరబాద్ విద్యానగర్ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ ధనంజయ్ లాంటి బలమైన వ్యక్తులు బిసి ఉద్యమంలో ముందుండడం చాలా సంతోషకరమని, ఈ స్పూర్తిని కొనసాగిస్తూ యువకులు బిసి ఉద్యమంలో పాల్గొని బహుజన రాజ్యాధికారం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, నాయకులు జెల్లా నరేందర్, నీల వెంకటేశం, నందగోపాల్, ఉదయ్, వనమాల రమేష్, చాపల యాదయ్య, సయ్యద్, గంజి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

– ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)** సంప్రదాయ పంటల సాగుతో పాటు పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం మాచారెడ్డీ మండల కేంద్రంలోని డ్రాగన్ పండ్లతోట, కొత్త పల్లి గ్రామంలోని నర్సరీ, సోమార్ పేట్ లోని వరి ధాన్యం కేంద్రం, మాచారెడీ లోని సారీ సెంటర్, లక్ష్మీ రావుల పల్లి లోని డైరీ ఫాం లను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కువ నీటి వినియోగం, తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ సంపాదన కలిగిన డ్రాగన్ ఫ్రూట్స్ సాగు పై రైతులను ప్రమోట్ చేయాలని సూచించారు. కేవలం 45 రోజుల్లోనే పంట దిగుబడి వస్తుందని అన్నారు, తన ఎకరం పొలంలో పండిస్తున్న పంటను 2 టన్నుల డ్రాగన్ ఫ్రూట్ ను ఇప్పటి వరకు అమ్మి 3 లక్షల రూపాయలు సంపాదించామని లబ్ధిదారు యాసీన తెలిపారు. మహిళా శక్తి పథకం క్రింద మహిళా సంఘం నుండి 3 లక్షల రూపాయలు రుణం తీసుకుని డ్రాగన్ ఫ్రూట్ సాగుచేయడం జరుగుతున్నదని తెలిపారు. ఒకసారి పంటను వేస్తే 20 సంవత్సరాల పాటు పంట వస్తుందని తెలిపారు. అనంతరం కొత్తపల్లి లోని పట్టు పురుగుల యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అదే గ్రామంలో నాలుగు ఎకరాల భూమిలో కూరగాయలు, పండ్లు, చేపల పెంపకం చేపడుతున్న బోడ శ్రీకాంత్ తన తల్లి పేరున మహిళా సంఘం నుండి లక్ష రూపాయలు రుణం తీసుకుని పంటల సాగు చేసున్నానని తెలిపారు. సంవత్సరానికి సుమారు 5 నుండి ఆరు లక్షల రూపాయలు సంపాదిస్తున్నమని, తన కుటుంబ సభ్యులే పనులు చేస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. అనంతరం సొమార్ పేట్ లో ఐ.కే. పి. వారిచే వరి ధాన్యం కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. వరి ధాన్యాన్ని ఆర బెట్టి కేంద్రానికి తీసుకు వచ్చే విధంగా రైతులకు తెలియజేయాలని అన్నారు. గోదాం నిర్మాణానికి మహిళా సంఘానికి భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. అనంతరం మాచా రెడ్డి గ్రామంలో మహిళా సంఘం నుండి, మహిళా శక్తి పథకం క్రింద బ్యాంక్ లింకేజ్ క్రింద 3.75 లక్షల రుణం తీసుకొని సారీ సెంటర్, చెప్పుల దుకాణం నడిపిస్తున్న తస్లీమా బేగం దుకాణాన్ని కలెక్టర్ సందర్శించి వ్యాపారం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ రావుల పల్లె గ్రామంలోని తుమ్మ రవళి మహిళా శక్తి పథకం క్రింద మహిళా సంఘం నుండి రుణం తీసుకొని పాల ఉత్పత్తి, వ్యాపారం ప్రారంభించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రోజూ 12 లీటర్ల పాలు తీస్తున్న మని, ప్రతీ పది రోజులకు రు. 7500/- సంపాదిస్తున్న మని తెలిపారు. బ్యాంకు లింకేజ్ క్రింద తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆదాయ మార్గాలు ఎంచుకొని ఆ దిశగా వ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ రావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహ రావు , తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి

*కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**రాజంపేట, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పోలీసు శాఖ ఆధ్వర్యంలో జరిగింది. రాజంపేట జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల కు చెందిన కుంబాజి హర్షవర్ధన్, దుబ్బని ప్రణీత్, లు క్విజ్ పోటీల్లో విజయం సాధించి బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, విద్యార్థుల దశ నుండే ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమని తెలిపారు. ఇదివలన భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలను తగ్గించే సామర్థ్యం పొందవచ్చని, విద్యార్థులు ఈ అవగాహనను సమాజంలో ఇతరులకు కూడా పంచాలని సూచించారు. రోడ్ సేఫ్టీ అంబాసిడర్లను కూడా నియమించామని, డ్రైవింగ్ రూల్స్ మీద సరైన అవగాహన ఉంటే ప్రమాదాలను నియంత్రించగలమని ఆయన అన్నారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ, డిఎస్పి నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి రాజు, పలువురు పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవనపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ - ఎస్ఐ రాజు



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)** పోలీస్ అమరవీరుల స్మృతిలో భాగంగా దేవనపల్లి పోలీస్ స్టేషన్ నలో కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ సూచనల మేరకు ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించినట్లు ఎస్ఐ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ కాలేజ్ స్టూడెంట్స్ డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్ ఫంక్షనింగ్ విధానము వెపన్స్ వాటి యొక్క యూసేజ్ వివరించడం జరిగింది. ఈ ప్రోగ్రాం మైనారిటీ కాలేజ్ స్టూడెంట్స్ డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ లెక్చరర్స్ దేవనపల్లి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి...!




**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి)** దేవునిపల్లి పిఎస్ పరిధిలోని నరసన్నపల్లి బస్టాండ్ లో ఒక గుర్తు తెలియని వ్యక్తి సుమారు 40 నుంచి 45 సంవత్సరాల గల వ్యక్తి మరణించినట్లు రాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సమాచారంగా మేరకు వెళ్లి చూడగా మరణించి ఉన్నాడు అని. ఇతను తెలుపు గడ్డం నల్లని చొక్కా బూడిద కలర్ ప్యాంటు వేసుకున్నడని, ఎవరైనా గుర్తు పడినట్లు అయితే ఈ కింది నంబర్లకు సమాచారం అందించగలరు.కామారెడ్డి రూరల్ సిఐ 8712686148 దేవునిపల్లి ఎస్సై 8712686150.

## పనులను వేగవంతం చేయాలి

– కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 24+ (ప్రజా జ్యోతి)** ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న రోడ్లు, కాల్వలు, భవనాల, తదితర పనులకు ప్రతిపాదించిన పనులను నాణ్యతతో చేపట్టాలని , పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వివిధ ప్రభుత్వ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమేషనర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కురిసిన వర్షాల వలన రోడ్లు, కాల్వలు, తదితర పనులకు ఆయా శాఖలు మరమ్మత్తులకు ప్రతిపాదించడం జరిగిందని, అట్టి పనులను వేగవంతం చేయాలని అన్నారు. చేపడుతున్న పనులను నాణ్యతతో నిర్వహించాలని, ప్రతీ పనికి సంబంధించిన ఫోటోలు సమర్పించాలని తెలిపారు. ఆయా పనులు పూర్తి చేసి యుటిలైజేషన్ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలసిన మాజీ సర్పంచ్.

**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 24(ప్రజాజ్యోతి ):** ఇటీవల జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా నియమింపబడ్డ అంతి రెడ్డి రాజారెడ్డిని సాటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జావిదోద్దిన్ గురువారం రోజున మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇంకా పై పదవులకు ఎదగాలని అయన తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరు: కేటీఆర్



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 24( ప్రజా జ్యోతి)**కాంగ్రెస్ పాలనలో ఎవరు సంతోషంగా లేరని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి కేటీఆర్ అన్నారు ఆయన గురువారం హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ లో జరిగే పోరుబాటకు వెళుతున్న సమయంలో డిచ్పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్న పోలీసు భార్యలు మాజీ మంత్రి కేటీఆర్ ను అడ్డుకున్నారు తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కేటీఆర్ ను వేడుకున్నారు వారి విజ్ఞప్తి మేరకు అసెంబ్లీలో చర్చిస్తామని తప్పకుండా న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు కేటీఆర్ వెంట ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఉన్నారు కాగా అదిలాబాదులో రైతు ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న మాజీ మంత్రి కేటీఆర్ ను గురువారం కామారెడ్డి జిల్లా భారత రాష్ట్ర సమితి నేతలు కలిసి స్వాగతం పలికారు. సదాశివానగర్ మండలం కుప్పియాల స్టేజి వద్ద ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు ప్రజలు అన్ని ఆలోచిస్తున్నారని త్వరలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని ఆయన అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి కొంతమందికి చేసి చేతులు దులుపుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇస్తామని చెప్పి ఇప్పటికీ రెండు పంటలైన రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటు

– రైతుల ఆందోళన



**రాజంపేట, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కాకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట మండలంలోని కొండాపూర్, ఎల్లారెడ్డిపల్లి, గుండారం, సిద్దాపూర్ గ్రామాల్లో రైతులు కల్లాలు లేక రోడ్లపైనే ధాన్యం నిల్వ ఉంచాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నారు.వరి ధాన్యం నిల్వ చేయడానికి తగిన సౌకర్యాలు లేకపోవడం, రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని వారు వాపోయారు. సకాలంలో ధాన్యం కొనుగోలు జరగకపోవడం, రైతుల ఆర్థిక సమస్యలను మరింత తీవ్రముగా మార్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలంటూ రైతులు అధికారులను కోరుతున్నారు.

## కన్కల్ అమర్ల బండ గ్రామాల మధ్య డాంబర్ రోడ్డు ను దున్నేసిన వైనం

* లక్షలతో కూడుకున్న డాంబర్ రోడ్డు ను దున్నేశారు
* రోడ్డుపై కేజీ వీల్స్ వెళితే పట్టుకొని కేసులు చేసే అధికారులు
* రోడ్డు దున్నిన వారిపై చర్యలు తీసుకుంటారా...వేచి చూడాలి ..?



**తాడ్వాయి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)** ఒక గ్రామానికి రోడ్డు వేయాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నది.ప్రభుత్వం వెచ్చించిన డబ్బులతో గ్రామాల మధ్య సత్సంబంధాలు మెరుగు పడాలంటే ప్రధాన భూమిక పోషించేది రహదారులే...అలాంటి రహదారినీ గుర్తుతెలియని వ్యక్తులు ఏకంగా 100 మీటర్ల మేర రోడ్డును ట్రాక్టర్ ల సహాయంతో దున్నేసిన ఘటన తాడువాయి మండలంలోని కన్కల్ గ్రామ శివారులో చర్చనీయాంశంగా మారింది.వివరాల్లోకి వెళితే... తాడ్వాయి మండలంలోని కన్కల్ నుండి అమర్ల బండ కు పోయే రహదరిని కన్కల్ గ్రామ శివారులో వేసిన పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో వేసిన రోడ్డును యదేచ్ఛగా ధ్వంసం చేయడంతో కన్కల్,అమర్లబండ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ఇంత పెద్ద ఘటన జరిగిన సంబంధిత అధికారులు ఏమీ తెలియనట్టు ఉండడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.ప్రభుత్వ ఆస్తి ధ్వంసం చేసిన బాధ్యులపై చర్యలు తీసుకుంటార లేదో వేచి చూడాల్సిందే ఇదే విషయమై తాడ్వాయి పంచాయతీరాజ్ శాఖ డీఈ సంగమేశ్వర్ అధికారిని వివరణ కోరగా... రోడ్డు ధ్వంసం చేసిన విషయం వాస్తవమేనని ఆయన అన్నారు.దానిపై పూర్తి విచారణ చేపడుతున్నామని తెలిపారు.రోడ్డును ధ్వంసం చేసిన ఎంతటి వారైనా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## వరి ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి

– కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 24( ప్రజా జ్యోతి)** వరి ధాన్యం సేకరణకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం రోజున కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో వానా కాలం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ. 2,320-00 , సాధారణ రకానికి రూ. 2300-00 , సన్నారకం వడ్లకు అదనంగా రూ.500/- చెల్లిస్తున్నదని తెలిపారు. సన్నరకం ధాన్యం గుర్తించడానికి సన్నరకం ధాన్యం నింపిన బస్తాలకు ఎర్రదారంతో కుట్టి ఎస్ అనే అక్షరం ముద్రించాలనీ ఆదేశించారు. దొడ్డు రకం ధాన్యం బస్తాలకు ఆకుపచ్చ దారంతో కుట్టాలని సూచించారు. రెండింటినీ వేరు వేరు లారీల్లో నింపి మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగు నీటి వసతి, ఎండ నుంచి రక్షణ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య, జిల్లా సహకార అధికారి రాం మోహన్, డి. పి.ఎం.రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.




## బావిలో పడి వ్యక్తి మృతి

**తాడ్వాయి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)** తాడ్వాయి మండలంలోని నందివాడ గ్రామంలో వ్యక్తి బావిలో పడి మృతి చెందినట్లు సిఐ సంతోష్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందివాడ గ్రామానికి చెందిన ముక్కుబుదేవ్వ (భర్త )రాజలింగం ,వారి యొక్క చిన్న కొడుకు ముక్కు సాయికుమార్ వయస్సు (25 ) ఇతనికి గత మూడు సంవత్సరాల క్రితం మద్దికుంటకు చెందిన అఖిలతో పెళ్లి జరిగింది. వారికి ఒక బాబు శ్రీహష్ (2) సంవత్సరాలు ఉన్నాడని తెలిపారు. కొంతకాలం నుండి భార్యాభర్తలు గొడవ లు పడుతున్నారని , 20వ తేదీ నాడు సాయికుమార్ అతని భార్య కుటుంబ సంసార విషయంలో గొడవ పడ్డారని ఇట్టి విషయంలో సాయికుమార్ మనస్తాపం చెంది ఇంట్లో నుండి బయటకు వెళ్లి ఎస్సీ కాలనీలో ఉన్న శాతబావి వద్దకు వెళ్లగానే అతని వెనకాలే భార్య అఖిల గ్రామస్తురాలు స్వర్ణలత వెళ్లగా అతను బావి అంచుపై కూసుండడంతో భార్య చేతులు పట్టి బ్రతిమిలాడిన భార్య చేతులు విడిపించుకొని బావిలో దూకి చనిపోయాడని తెలిపారు. కుమారుడి మరణం పై ఎవరిపై అనుమానం లేదని అతని తల్లి ముక్కు బుధవ్వ తెలిపారు. ఇట్టి విషయమై యేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.




## పిడుగుపాటుతో మృతి చెందిన రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలి

-జిల్లా కలెక్టర్ కు మాజీ జెడ్పిటిసి వినతి



**నాగిరెడ్డిపేట్ అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలం బొల్లారం గ్రామంలో మంద వెంకటి,అనే రైతు ఇటీవలే పిడుగుపాటుకు గురై మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరుతూ నాగిరెడ్డిపేట మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను గురువారం జిల్లా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడుగుపాటు గురై మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయల పరిహారం అందించాలని కోరారు.మృతుని కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అతని భార్య రమ్య నిండు గర్భిణీ కావడం,పైగా అతని తండ్రి కూడా తీవ్రంగా గాయపడి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.ప్రభుత్వం ఈ కుటుంబానికి పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## పేదల బియ్యం పెద్దోళ్ల పాలు



- అధికారులకు వాటా, రీసైకిలింగ్, తో రైస్ మిల్లులకు తరలింపు... అధికారులు అటువైపు చూడని వైనం
- సంబంధిత అధికారులకు అంతా తెలుసు...?

**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి)** కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుండగా కొంతమంది అడ్డదారులు తొక్కుతూ, పేదల బియ్యాన్ని పెద్దోళ్లకు అమ్ముకుంటూ, వాటిని రీసైకిలింగ్ చేసి వాటిని రీసైక్లింగ్ చేసి అధిక ధరలకు విక్కయిస్తున్నారు. కొన్ని రైస్ మిల్లులు డిఫాల్ట్ గా ఉన్న వాటికి కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా తక్కువగా కొనుగోలు చేసి తో సివిల్ సప్లై కి అప్పజెప్పడానికి నాన తంటాలు పడుతున్నారు. ఆ సందర్భంలోనే వారు బ్రోకర్లు నియమించుకొని రేషన్ బియ్యాన్ని గ్రామాల్లో తిరుగుతూ ద్విచక్ర వాహనాలు, టాటా ఏసీలు, కార్లు, డీసీఎంలు ఎలా వీలు అయితే అలాగా దోచుకుంటున్న వైనం జిల్లాలో కొనసాగుతున్నప్పటికీ, సివిల్ సప్లై అధికారులు గానీ, జిల్లా కలెక్టర్ గాని స్పందించకపోవడం, స్పందించిన నామ మాత్రపు కేసులతో సరిపెడుతూ వదిలిపెట్టడంతో బ్రోకర్లు, కోట్లకు పడగలెత్తుతూ పెద్దలకు బంగారు బిస్కెట్లుగా మారి అమాయకులను మోసం చేస్తున్నారు. ఈ తాతంగమంతా జిల్లా స్థాయి అధికారులకు, మండల, డివిజన్, స్థాయి అధికారులకు తెలిసినప్పటికీ వారికి వాటా టక్కున జీతంలా ఒకటో తేదీన ముట్టడంతో ఫిర్యాదు చేసిన స్పందించరు. పైగా ఫిర్యాదు చేసిన వారి సమాచారాన్ని అక్రమార్కులకు ముందుగానే చేరవేయడంలో అధికారులు దిట్ట..! గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇంద్ర నగర్ కాలనీలోని శివ సాయి ట్రేడర్స్ యజమాని,ఇష్టం వచ్చినట్టు నడిపిస్తున్న పిడిఎస్ బియ్యం దుకాణాలు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీలో శ్రీ శివ సాయి ట్రేడర్స్ వ్యవసాయ పంటల ఉత్పత్తి పేరుతోషాపును నెలకొల్పి , పేరుకు మాత్రమే మక్కలు ,వడ్లు, చింతపండు ,చింత గింజలు,నూకలు కొంటున్నామని చెప్పడం. ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పిడిఎస్ బియ్యాన్ని కొంటున్నారు, ఇంత జరిగిన సివిల్ సప్లై అధికారులు పట్టించుకోవడం లేదు, కనీసం తనిఖీలు కూడా లేదు , లైసెన్స్ తీసుకోవడం ఒకటి వారు నడిపించే దందా మరొకటి పక్కదారి పడుతున్న పిడిఎస్ బియ్యాన్ని అధికారులు పట్టించుకోకపోవడం లేదు, కామారెడ్డి పట్టణంలో విచ్చలవిడిగా నూకలు, వడ్లు, చింతపండు, చింత గింజల పేర్లతో గల్లీకో దుకాణలు నడిపిస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

## తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర" వ్యాసరచన

*సీఐ చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం, ఆర్కే, ఎస్ ఆర్ కె, డిగ్రీ కాలేజీ లలో, వి ఆర్ కె జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు "తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో" నా పాత్ర మరియు విచక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకం అనే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించినట్లు కామారెడ్డి పట్టణ చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థిని, విద్యార్థులు కళాశాల యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు

* అత్యవసర వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీలకం
* నిరుపేదలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి కృషి
* దౌల్తాబాద్ లో రూ156 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు దామోదర్ రాజనర్సింహా, కొండా సురేఖ
* దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్పుకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలి : మంత్రి దామోదర్ రాజనర్సింహా.



**సంగారెడ్డి,అక్టోబర్ 24(ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో రూ:156 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు రాజనర్సింహ, మెదక్ ఇంఛార్జ్ మంత్రి, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, టిజి ఐసిసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మి రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నర్సాపూర్, దౌల్తాబాద్ ప్రాంతంలో నర్సాపూర్- సంగారెడ్డి రోడ్డు పై తరచూ ప్రమాదాలు జరగడం వల్ల ప్రజలకు అత్యవసర వైద్యం అందించడంలో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి దామోదర్ అన్నారు. నర్సాపూర్ - సంగారెడ్డి రోడ్ లో గతంలో అనేక ప్రమాదాలు జరగగా, అటువంటి సంఘటనలకు సత్వర వైద్యం అందించ డానికి ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగ పడుతుందని మంత్రి దామోదర్ అన్నారు. దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి సంబంధించిన ప్రతి పాదనలు సిద్ధం చేయాలని, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ , వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజల కు సమానంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించా మని, పేదవారికి ఉచిత వైద్యం అందించడంలో ఏలోటు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు అంటూ, ప్రజలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్య విద్య, పర్యావరణం, సామాజిక ఆరోగ్యం వంటి అంశాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాము ఖ్యత నిస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ ఆరోగ్యం కాపాడుతామని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి సురేఖ పేర్కొన్నారు. దౌల్తాబాద్ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి వీలైనంత త్వరగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని మంత్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి గాయత్రీ, ఆర్ డి ఓ రాజు తహసీల్దార్ ఫరీనా షేక్, డాక్టర్ దివ్య జ్యోతి , ప్రజాప్రతి నిధులు మదన్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్కగళ్ళ కిరణ్ కుమార్ టీచర్‌ను సన్మానించిన

* కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి



**జగదేవపూర్, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని మాందాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలకు నూతనంగా టి జి టి కిరణ్ కుమార్ ఉపాధ్యాయ ఉద్యోగం వచ్చినందున కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి, మునిగడప కాంప్లెక్స్ హెచ్ ఎం కనకయ్య, ఉపాధ్యాయులు మద్దూరి పోచం లు సన్మానించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి మాట్లాడుతూ అట్టడుగు వర్గాలనుండి ఎన్నో వడిదురుకులు ఎదుర్కొనే 2024 డిఎస్సీ లో ఉద్యోగం సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కిరణ్ కుమార్ గతంలో డప్పు కొట్టే స్థాయి నుంచి ఎలక్ట్రిషన్ గా వర్క్ చేసి కష్టపడితే ఉద్యోగం సాధించవచ్చని నిరూపించారు అని అన్నారు. కిరణ్ కుమార్ గజ్వేల్ మండలం రిమ్మన గూడ గ్రామం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మల్కగల కిరణ్ కుమార్ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. కిరణ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకుని అందరూ కష్టపడితే ఫలితాలు సాధించవచ్చని నిరూపించారు అని అన్నారు.

## శ్రమ దోపిడీకి గురవుతున్న మున్సిపల్ కార్మికులు

* చాలీ చాలని వేతనాలతో మున్సిపల్ కార్మికుల బతుకులు
* కాంట్రాక్ట్ కార్మికలను పర్మనెంట్ చేయాలి
* రేపు ఛలో హైదరాబాద్ జయప్రదం చేయండి



**జహీరాబాద్, అక్టోబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** మున్సిపల్ లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, జీతాలు పెంచాలని, మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. అక్టోబర్ నెల 25న చలో హైదరాబాద్ సిడి యంఏ ఆఫీస్ జయప్రదం చేయాలని అన్నారు. గురువారం మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ.... మున్సిపల్ లో కాంట్రాక్ట్ కార్మికులుగా అనేక సంవత్సరా లుగా తక్కువ వేతనంతో కార్మికులు పనిచేస్తున్న, వీరిశ్రమను ప్రభుత్వాలు గుర్తించక పోగ, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న మునిసిపల్ కార్మికులకు అన్యాయం చేయడం జరుగుతుందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మునిసిపాలిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల ను పర్మినెంట్ చేయాలని, రెండో పి ఆర్ సి లో కనీస వేతనం 26,000 రూపాయలతో పాటు కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల వలే మునిసిపల్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు డి ఎ అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం 25న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికు లంతా హాజరు కావాలని కోరారు. దీంతో పాటు ఛలో హైదరాబాద్ సంభందించిన అనుమతి కోసం కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ నాయకులు యశోదమ్మ, సంజీవ్, మోహన్, శ్రీనివాస్ తదిరులు ఉన్నారు.

## కొల్లూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బదిలీ



**జహీరాబాద్, అక్టోబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మండలం కొల్లూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మోహన్ కుడి సంఘం పాఠశాలకి బధిలిపై వెళ్ళడం జరిగింది. అధే విధంగ మన కొల్లూరు గ్రామ పాఠశాలకి నూతన ఉపాధ్యాయురాలుగా పసల్వాది అక్షర మేడం బధిలి పై రావటం జరిగింది. కావున ఈ రోజు ఇరువురికి మన కొల్లూరు గ్రామ పెద్దల సమక్షంలో సన్మాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమ ములో మాజీ ఎంపీటీసీ సిహెచ్ రాజ్ కుమార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ సి సుబాకర్ మాజీ వార్డు సభ్యులు ఎం విష్ణు సి ఉదయ్ కుమార్,రేషన్ డీలర్ కె పాండు, జనని ఫౌండేషన్ చైర్మన్ బిఎస్ఎస్ అధ్యక్షులు చింతలగట్టు శివరాజ్,సామాజికవేత్త దనరాజ్ గౌడ్ 24 న్యూస్ రిపోర్టర్ దిగంబర్,గ్రామ పెద్దలు శేరి సంగమేష్ మలగారి బాలప్ప, నర్సింహా రెడ్డి దేవుని రాజు గొల్ల సంగన్న డప్పుర్ తిప్పన్న డప్పుర్ హరి,వీరన్న సి సంజీవ్ దేవదాస్ బి పాండు మరియు యువకులు విద్యార్థులు గ్రామస్థులు తిదితరులు పాల్గొన్నారు.

## బోర్ మోటార్ అందజేసిన వాల్దాస్ మల్లేష్ గౌడ్



**కొల్చారం (ప్రజాజ్యోతి)** బోరు,మోటర్ ను అంద చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దస్ మల్లేష్ గౌడ్ గురువారం కొల్చారం మండలం వరిగుంత్తం గ్రామంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దస్ మల్లేష్ గౌడ్ తన సొంత డబ్బులతో వరిగుంతం గ్రామ ఏస్సీ కాలని వారు తాగు నీటి సమస్యతో బాధపడుతున్నారని 48,000/ వేల రూపాయలతో బోర్,మోటర్ నీ ఈరోజు ఏస్సీ కాలని వారికి అందజేయడం జరిగింది, నీటి సమస్య ఉందని చెప్పగానే 80,000/ వేల రూపాయలతో బోర్ వేయించిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు శ్రీ రఘువీర రెడ్డి కి,48,000/ వేల రూపాయలతో బోర్,మోటర్ అందచేసిన రాష్ట్ర బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ దాతృత్వానికి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది,అధికారం మరియు పదవులు లేకున్నా అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్న వీరి ఇద్దరినీ బిజెపి పార్టీ నాయకులతో పాటు ఇతర పార్టీ నాయకులు కూడా అభినందించడం వారి యొక్క సేవ తత్పరతకు నిదర్శనం,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు పాతూరి దయాకర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,గ్రామ పెద్దలు శ్రీధర్ గౌడ్ బీజేపీ నాయకులు కృష్ణగౌడ్,అరుణ్ గౌడ్,సంగమేశ్వర, కుర్మ మనయ్య,బ్యాగారి ప్రేమయ్య,నీరుడి రత్నం,తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూర్ గ్రామానికి సందర్శించిన ఎంపీడీవో సుధాకర్

* గ్రామంలో సమస్యల రాకుండా చూసుకోవాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆదేశించిన ఎంపీడీవో



**జహీరాబాద్, అక్టోబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )** మండల పరిధిలోని కొల్లూరు గ్రామాన్ని ఝరాసంగం మండలాధికారి, (ఎంపిడివో ) సుధాకర్ బదిలీ పై ఇక్కడికి వచ్చినప్పటి. నుండి, మండలంలోని గ్రామాలను సందర్శించి, ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని, విధి నిర్వహణలో భాగంగా ప్రజల అవసరాలు తీర్చుటకు, ప్రతిరోజు ఏదో ఒక గ్రామాన్ని సందర్శిస్తున్నారు. అందులో భాగంగా, ఝరాసంగం మండలలోని కొల్లూరు గ్రామంలో ఎంపీడీవో సుధాకర్ పర్యటించారు. గ్రామంలోని వీధులలో తిరుగుతూ పారిశుద్ధ్యం పనులను ఆయన పరిశీలించారు. పారిశుద్ధ్యం పనులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని గ్రామ పంచాయతీ సిబ్బందిని ఆయన ఆదేశించారు. గ్రామం లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయు రాలతో మాట్లాడుతూ సమయపాలన పాటించాలని తెలిపారు. అదే విధంగా అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి చిన్నపాటి రేకులు గదిలో అంగన్వాడి కేంద్రాన్ని నిర్వహించడం చూసి ప్రభుత్వ పాఠశాల. లోని ఒక గదిలో అంగన్వాడి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవాలని రేపటి నుండి అక్కడి నుండే విధులు నిర్వహించాలని అంగన్వాడి ఉపాధ్యాయురాలిని ఆదేశించారు. గ్రామంలోని నర్సరీని కూడా మండల అధికారి సందర్శించారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా, ఇంటింటికి మంచి నీటిని సరఫరా చేస్తామని వాగ్దానం చేసి, గ్రామానికి పైపు లైన్ కూడ వేసి నల్లాలను బిగించి, ఇప్పటికి నీటిని విడుదల చేయలేదని, గ్రామ ప్రజలు తెలుపగా, అధికారులతో మాట్లాడి, మిషన్ భగీరథ నీటిని మీ గ్రామానికి కూడా సరఫరా అయ్యేలా చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి



నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్ 24** చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మి రెడ్డి అన్నారు గురువారం మండల పరిధిలోని వెంకట్రావుపేట్, నాగ్సు న్ పల్లి తాండ సలాబత్ పూర్ గ్రామాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి ముఖ్య అతిథి గా హాజరై ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా వరి ధాన్యానికి మక్కా జనులకు బోనస్ ఎలాంటి షరతులు విధించకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వ హయాంలోనే దళారుల వారి నుండి రైతులను కాపాడేందుకు స్వయంగా ప్రభుత్వమే మద్దతు ధరను ప్రకటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని గుర్తు చేశారు తడిసిన ధాన్యం తో పాటు చివరి గింజ వరకు దాన్యం కొనుగోలు చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ మాజీ సిడిసి చైర్మన్ దుర్గారెడ్డి మాజీ ఎంపీపీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచులు ఆల్మాయిపేట ఎల్లం చంద్రశేఖర్ గుప్తా ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ ఆంజనేయులు, ఐ కే పి, ఏపీఎం సంగమేశ్వర్ ఆర్ఐ శ్రీహరి నాయకులు, కాంతరావు, పోలా నవీన్ కుమార్ మనోహర్ రెడ్డి ఊరట్ల శివ సొసైటీ డైరెక్టర్ మల్లేశం తునికి మాజీ ఉప సర్పంచ్ మాణిక్య రెడ్డి రైలాపూర్ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సారా ప్రతాప్ గౌడ్ ,సర్దార్, ఐకెపి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియం చేసుకోవాలి

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు
ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ
ఏపీఎం యాదగిరి



**రాయపోల్ అక్టోబర్ 24** ప్రజా జ్యోతి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఐకెపి ఎపిఎం యాదగిరి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ వారు రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కావున రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకెపి కేంద్రాలను రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన సీఏలకు సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జహీర్, వివిధ సీసీలు బాల్ రాజు, నాగరాజు, వైకుంఠం, సునీత, లక్ష్మణ్, కనకరాజు, మహేష్, ఏ ఈ ఓ ల సంతోష్, బాపురాజ్, సునంద, శిరీష, వివిధ పార్టీల నాయకులు ఆది వేణుగోపాల్, భద్రయ్య, ఏసు, గణేష్, బండారు లాల్, పోతురాజు కిషన్, బోరింగ్ శ్రీనివాస్, ఆది మహేష్, స్వామి,కృష్ణ,రాజు, మల్లేశం, యాదగిరి, సత్యపాల్, నరసింహారెడ్డి, గణేష్,మల్లయ్య, ఈరయ్య, పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యం గింజ కొంటాం

* రైతులెవరు ఆందోళన చెందవద్దు



**నారాయణఖేడ్:** రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే మ ప్రభుత్వ ధ్యేయం, రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది, రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరను అందిస్తాం, రైతులకు అన్ని విధాలుగా మా ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు, కాంగ్రెస్ నాయకులు రమేష్ చౌహాన్,పండరి రెడ్డి, అశోక్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్, ఈశ్వరప్ప, శంకర్ ముదిరాజ్, దత్తు గౌడ్,నరసింహ రెడ్డి, నెహ్రూ నాయక్, జ్ఞానేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి మాజీ ఎంపీటీసీ,రాజు నాయక్,శివ కుమార్,ఎంకన్న సాగర్, రైతులు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు విద్యార్థులు ఎంపిక



**జగదేవపూర్, అక్టోబర్24(ప్రజాజ్యోతి)** ఎస్ జీఎఫ్ రాష్ట్ర స్థాయి ఖోఖో కుకునూర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఖోఖో క్రీడ పోటీల్లో విద్యార్థులు రుచిత, కీర్తన, నవ్య ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు. ఈ నెల 27, 28 తేదీల్లో కామారెడ్డిలో జరిగే పోటీల్లో పాల్గొనున్నారని తెలిపారు. విద్యార్థులు ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాద్యాయులు, పీఈటీ అశోక్ అభినందించారు.

## ఏమ్మార్వో కార్యాలయంకి ఫ్యాన్లు కుర్చీలు అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూర్ ప్రజాజ్యోతి :** నంగునూరు మండలం కేంద్రంలోని ఏమ్మార్వో కార్యాలయంకి ఫ్యాన్లు కుర్చీలు 25,000/- రూపాయలు విలువ గల వస్తువులను ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి స్థానిక ఏమ్మార్వో సరిత రెవెన్యూ ఇన్స్పెక్టర్లు లింగం జయసూర్య& కార్యాలయ సిబ్బంది సమక్షంలో అందజేశారు ఏమ్మార్వో కార్యాలయంకి ఫ్యాన్లు కుర్చీలు అందజేజేశారు ఈ కార్యక్రమంలో విఆర్ఆర్ టీం సభ్యులు గోవిందారం రవి, బిక్షపతి, సంపత్ యాదవ్ మధు కొల శ్రావణ్ గౌడ్ సురేష్ వంశీ ఏమ్మార్వో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయ బృందం

పరిగి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సెయింట్ జూడ్స్ పాఠశాలలో నిర్వహించిన బాల బాలికల అండర్ 14, అండర్ 17 వాలీబాల్ క్రీడల్లో పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు అండర్ 14విభాగంలో నిత్య,అంకిత,బృహదీశ్వర్, అభిరామ్, అండర్ 17



విభాగంలో సంధ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నర్సింహులు గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## శ్రీ తిరుమలనాథ స్వామి రథోత్సవంలో పాల్గొన్న మారుతీ కిరణ్ బూనేటి

పరిగి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):
పూడూర్ మండలం పెద్దెమ్ముంతల్ గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి రథోత్సవం కార్యక్రమంలో బిజెపి పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, జిల్లా





కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, పూడూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి, పరిగి టౌన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బిజెపి యువ నాయకులు ప్రకాష్, అజయ్ కుమార్, నరసింహ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల.. ఛలో నాగర్ కర్నూల్

- మాలల ఆత్మ గౌరవ సభని విజయవంతం చేద్దాం
- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటయ్య
- అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ముత్యాప్ప

పరిగి, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి):
పరిగి పట్టణ కేంద్రంలోని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మాలల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్ ను మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి వెంకటయ్య.



అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ముత్యప్ప ల ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ నెల 27 న నాగర్ కర్నూల్ పివి రావు సభ ప్రాంగణంలో జరిగే మాలల ఆత్మగౌరవ సభ కార్యక్రమాని విజయవంతం చేయాలని, ఈ సభకు ప్రతి ఒక్కరు పాల్గొని మాలల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. మాల సంఘాల నాయకులు, ఉద్యోగులు, మాల బంధువులు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షులు ఎన్.నర్సింలు, ప్రధాన కార్యదర్శి ఎం నర్సింలు, కార్యవర్గ సభ్యులు, జంగయ్య, రమేష్, హనుమప్ప, మాల మహానాడు నాయకులు మాటుగూడెం వెంకటయ్య, మాదారం వెంకట్, కంకల్ హనుమంతు, శ్రావణ్ కుమార్, లక్ష్మీదేవి పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన డిఎస్పి

-ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయి
-తాండూర్ డిఎస్పీ బాలకృష్ణారెడ్డి

తాండూర్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి :
తాండూర్ సబ్ డిజన్ పరిధిలోని పెద్దేముల్ పోలీస్ స్టేషన్ ను తాండూర్ డిఎస్పి




బాలకృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులు, పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అన్ని గ్రామాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలతో భాగస్వామ్యం చేయాలన్నారు. అంతే గాకుండ సైబర్ క్రైమ్, సీసీ కెమెరాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని పెద్దేముల్ ఎస్సై గిరి కి సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు శాంతిభద్రతల విషయమై ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్కు వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి ఫిర్యాదుదారుడి సమస్యపై ఆరా తీయాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం విధినిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చేయొద్దన్నారు.

## గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### పరిగి ఎమ్మెల్యే, డాక్టర్ రామ్మోహన్ రెడ్డి

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) అక్టోబర్ 24 :
వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలో పోడు భూములకై హక్కు పత్రాలు కల్పించడం కొరకు చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో గురువారం రోజు కలెక్టర్ ప్రతీక్ జైన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ





కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...అటవీ నివాసితుల చట్టం 2006లో పార్లమెంటు ద్వారా చేయబడి 2007 డిసెంబర్ 31 నుంచి ఈ చట్టం అమల్లోకి వచ్చి, దీని ద్వారా తరతరాల నుంచి అడవి పై ఆధారపడి జీవనాధారం పొందుతున్న గిరిజన తెగలకు హక్కులు కల్పించడాని కై, ఈ చట్టం ప్రకారం 2005 డిసెంబర్ నాటికి అటవీ భూమిలో నివాసం ఉండి సాగు చేస్తూ ఆ భూమిపై జీవనాధారం సాగించే గిరిజనులకు మాత్రమే పోడు భూములకై హక్కు పత్రాలు ఇస్తామని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సాగులో లేకుండా చెట్లను నరకడం గానీ భూమిని ఆక్రమించడం గాని అలాంటి చర్యలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అలాంటి వాటిని ఉపేక్షించబోమని అన్నారు. మందిపాల్ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న 208 సర్వేనెంబర్ లో గల అసైన్మెంట్ భూమి 143 ఎకరాలు మాత్రమే ఉంది అని, అట్టి భూమిని ఇవ్వడానికి సాగులో ఉంటే సర్వే చేసి అర్హులైన రైతులకు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. పోడు భూములకై హక్కు పత్రాలు గిరిజనులకు మాత్రమే ఇస్తామని,ఎస్సీ,బీసీలకు ఇవ్వరని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పోడు వ్యవసాయం చేస్తూ ఇప్పటివరకు పట్టాలు పొందని గిరిజనులకు హక్కు పత్రాలు కల్పించి పోడుగోడుకై వీడ్కోలు పలకడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి అన్నారు. పోడు భూముల పట్టాలు సాగులో ఉండే అర్హులైన రైతులకు మాత్రమే దక్కేలా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించడం జరిగింది. రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని పోడు భూములపై, అసైన్మెంట్ భూములపై హక్కు పత్రాలు సమర్పించిన తర్వాత బ్యాంకర్లతో,వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఈ భూములపై రైతు భరోసా,రైతు బీమా, వ్యవసాయానికై ఋణ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ లింగ్య నాయక్,ఫారెస్ట్ అధికారులు డిఎఫ్ఓ ప్రతిమా,సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్, సాయికుమార్, తహసీల్దార్ ప్రభూలు,మాజీ జెడ్పిటిసి రాందాస్ నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్,సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుపుల వెంకట్,చాకల్ పల్లి శేఖర్,మందిపాల్ కోకటం శివశంకర్, సలీం,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,` ౖతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రికెట్ టోర్నమెంట్ కప్ ను కైవసం చేసుకున్న రాయికోడ్ జట్టు

సంగారెడ్డి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)
రాయికోడ్ మండల కేంద్రంలో గల టవర్స్ కాలనీలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 లో 65 జట్లు పాల్గొనగా, ఫైనల్ మ్యాచ్ రాయికోడ్ 11 వర్సెస్ రేగోడ్ జట్ల మధ్య ఉత్కంఠగా సాగిన మ్యాచ్ లో ఐదు వికెట్ల తేడాతో రాయికోడ్ జట్టు విజయం సాధించింది. మైదానం లో టపాకాయలు పేల్చుతూ క్రీడాభిమానులు సంబరాలు అంబరానంటాయి. రాయికోడ్ జట్టు కెప్టెన్ రాము ప్రశాంత వాతావరణంలో ఈ టోర్నమెంట్ సాగినందుకు గ్రామ పెద్దలకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బహుమతులను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మలేదొడ్డి ఏసయ్య, మాజీ వరం వైస్ ప్రెసిడెంట్ తుకారం, కాంగ్రెస్ యువ నాయకులు రాజు గౌడ్, మైనారిటీ యువ నాయకులు మక్సూద్ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ట్రోపీలతోపాటు మొదటి బహుమతి రూ.44,444 , రెండవ బహుమతి రూ.33,333 రన్నర్ గా నిలిచిన రేగోడు జట్టుకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో క్రీడ మైదానం కావాలని మంత్రి దామోదర రాజనర్సింహకు దృష్టికి తీసుకెళ్లి మైదానం తేవడానికి కృషి




చేస్తామని క్రీడాకారులకు తెలియజేశారు.

## ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు

**-అత్యవసర వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీలకం**
**-నిరుపేదలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి కృషి.**
**-దౌల్తాబాద్ లో రూ.156 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ**
**- దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా మార్పుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి , అక్టోబర్ 24 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :
రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్





గ్రామంలో రూ:156 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు రాజనర్సింహ, మెదక్ ఇంఛార్జ్ మంత్రి, అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, టి జి ఐ సి సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. నర్సాపూర్ , దౌల్తాబాద్ ప్రాంతంలో నర్సాపూర్–సంగారెడ్డి రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరగడం వల్ల ప్రజలకు అత్యవసర వైద్యం అందించడంలోఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి దామోదర్ అన్నారు. నర్సాపూర్ – సంగారెడ్డి రోడ్ లో గతంలో అనేక ప్రమాదాలు జరగగా, అటువంటి సంఘటనలకు సత్వర వైద్యం అందించడానికి ఈ ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి దామోదర్ అన్నారు. దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ , వైద్యాధికారులను ఆదేశించారు. అన్ని వర్గాల ప్రజల కు సమానంగా వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, పేదవారికి ఉచిత వైద్యం అందించడంలో ఏ లోటు రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. "ఆరోగ్యం మనిషి ప్రాథమిక హక్కు" అంటూ, ప్రజలకు సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఆరోగ్యం మాత్రమే కాదు, ఆరోగ్య విద్య, పర్యావరణం, సామాజిక ఆరోగ్యం వంటి అంశాలకు తెలంగాణ ప్రభుత్వం ప్రాముఖ్యత నిస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ ఆరోగ్యం కాపాడుతామని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి సురేఖ పేర్కొన్నారు. దౌల్తాబాద్ కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి వీలైనంత త్వరగా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని మంత్రులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఅధికారి గాయత్రీ ,ఆర్ డి ఓ రాజు ,తహసీల్దార్ ఫరీనా షేక్, డాక్టర్ దివ్య జ్యోతి , ప్రజాప్రతినిధులు మదన్ రెడ్డి,ఆవుల రాజిరెడ్డి, రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు .



## వ్యక్తి అదృశ్యం.. కేసు నమోదు

సంగారెడ్డి అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):
రాయికోడ్ మండల పరిధిలోని నగ్వార్ గ్రామానికి చెందిన మహమ్మద్ యూసుఫ్(49) తండ్రి అమీనోద్దీన్ ఈనెల 18 తారీఖు నుంచి కనబడడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై నారాయణ వివరాల ప్రకారం.. వారి కొడుకు మహమ్మద్ ఆసిఫ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది. ఇంట్లో నుండి పోయేటప్పుడు గ్రీన్ కలర్ ఫుల్ షర్ట్, నలుపు కలర్ ప్యాంటు ధరించి ఉన్నారని, చామన ఛాయా రంగు గుండ్రని ముఖం ఉన్నదని ఎస్ఐ తెలిపారు. ఈ ఫోటోలోని వ్యక్తి కనిపించినచో ఈ క్రింది నంబర్స్ 8712656770,8712656732కు సమాచారం ఇవ్వగలరు.

## బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు స్కూల్ దుస్తులు అందజేసిన తహసిల్దార్ వెంకటేష్

బషీరాబాద్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండల కేంద్రంలో బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ గురువారం రోజు మండల్ తహసిల్దార్ వెంకటేష్, హాస్టల్ వార్డెన్ స్వప్న అందజేయడం



జరిగింది. ఈ సందర్భంలో తాసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మీకు ఉచితంగా బుక్స్ నోట్,దుస్తులు, భోజనం, అన్ని విధాలుగా మీకు సాయ సహకారాలు గవర్నమెంట్ అందిస్తుంది కాబట్టి మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 29 న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ధర్మ యుద్ధం మహా సభని విజయవంతం చేసుకుందాం



బషీరాబాద్ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి
అక్టోబర్ 29న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల మహా సభకను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధికారి ప్రతినిధి గజ్జల ప్రవీణ్ మాదిగ ఒక ప్రకటన తెలిపారు ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ మహా సభ విజయవంతం చేయడానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వున్న మాదిగ మరియు బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాల నుంచి ఎస్సీ మాదిగలు ఉప కులాల విద్యార్థి, నిరుద్యోగులు, యువకులు తప్పనిసరిగా హాజరు కావాలని, మాదిగ విద్యార్థులకు నిరుద్యోగులకు బంగారు భవిష్యత్తును అందించాలని అందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధం కావాలని ప్రభుత్వం మేడలు వంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయించడానికి సిద్ధం అవుదాం 29న జరిగే ధర్మ యుద్ధం మహా సభ ను విజయవంతం చేద్దాంఅని అన్నారు.

## గాలికుంటూ వ్యాధి సోకకుండా ముందస్తు నివారణ టీకాలు

శామీర్ పేట్, అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి)
పశువులకు గాలికుంటూ వ్యాధి సోకకుండా ముందస్తుగా నివారణ టీకాలను వేయించుకోవాలని శామీర్ పేట్ మండల పశు వైద్యాధికారి బిక్యానాయక్ అన్నారు. గురువారం శామీర్ పేట బాబాగూడ, మజీద్ పూర్, గ్రామాల్లో పశువులకు గాలికుంటు



వ్యాధి టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేసి, జియో ట్యాగింగ్ అనంతరం ఆన్ లైన్ చేస్తున్నామని తెలిపారు. ఈనెల 15 నుంచి వచ్చే నవంబర్ 25 వరకు టీకాలు వేస్తున్నామని తెలిపారు. మూడు గ్రామాల్లో కలిపి 1303 పశువులకు గాలికుంటు టీకాలు వేశామని చెప్పారు. పశువులకు గాలికుంటు వ్యాధి సోకడం వలన కాలి డెక్కలలో పుండ్లు అధికమై అలాగే పశువుల్లో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తి సామర్థ్యం కుంటుపడుతుందని తెలిపారు. టీకాలు వేయడం వలన పశువుల గిట్టలకు పుండ్లు రాకుండా ఉంటాయని, సొల్లు కారకుండా నివారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు ఎన్ భాస్కర్, ఎన్. బస్వరాజ్ , ఖాజ మొహినుద్దీన్, జగదీశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### పదవ తరగతి లో శత శాతం ఫలితాలు సాధించాలి

సంగారెడ్డి , అక్టోబర్ 24 ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :
దౌల్తాబాద్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ నెల్లూరు క్రాంతి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను





పరిశీలించారు. ఈ ఏడాది పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధన కోసం ఇప్పటి నుండి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యార్థులను ప్రతిభా ఆధారంగా గ్రూపులుగా విభజించి వారి సామర్థ్యాల పెంపొందించడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులు, విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదమరిచామా.. అంతే సంగతులు..!

### ప్రమాదకరంగా రోడ్డుకు అనుకోని ఉన్న బావి వాహనదారులకు ప్రాణసంకటంగా మారేనా?

కొడిమ్యాల,అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి):
ఏ మాత్రం ఆదమరచిన,అదుపుతప్పి డ్రైవింగ్ చేసిన బావిలో పడిపోవడం ఖాయమనే సంకేతాలు కళ్ళముందే కనబడుతున్నాయి.వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామ శివారులో కొండగట్టుకు వెళ్లే రహదారికి అనుకోని ఉన్న





వ్యవసాయ బావి గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది.దూరప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులు ఏ మాత్రం ఆదమరచి డ్రైవింగ్ చేసిన బావిలో పడే ప్రమాదం ఉంది.గతంలో కూడా కొండగట్టుకు వెళ్తున్న కారు బావిలో పడినట్లు స్థానికులు చెబుతున్నారు.అయినప్పటికీ అధికారులు పూర్తిస్థాయిలో రక్షణ చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు తక్షణమే రక్షణ చర్యలు చేపట్టి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిగుర్ల శ్రీనివాస్ నియామకం

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిగుర్ల శ్రీనివాస్ నియమితులు అయ్యారు బుధవారం హైదరాబాద్ విద్యానగర్లో బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య చిగుర్ల శ్రీనివాస్ ను



నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. పార్లమెంట్లో 50% బీసీ బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టడం కొరకై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ జిల్లాకు చెందిన చిగుర్ల శ్రీనివాస్ కు ఆర్ కృష్ణయ్య సూచించారు.ఈ సందర్భంగా చిగుర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ నపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,ఎక్స్ ఎంపీ ఆర్ కృష్ణయ్య కు, బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ కు, నాయకులకు జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## హాస్టళ్ల నిర్వహణలో అధికారులు, సూపరింటెండెట్లు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
హాస్టళ్ల నిర్వహణలో అధికారులు, సూపరింటెండెంట్లు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు.గురువారం కరీంనగర్లోని



బాలసదనం, సఖిసదన్, శిశుగృహ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ వసతిగృహాల్లోని పలు రికార్డులను పరిశీలించారు. పిల్లలు, శిశువులు, వర్కింగ్ ఉమెన్స్ వివరాలను అడిగితెలుసుకున్నారు. హాస్టల్లో పిల్లల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతిగృహంలో ఉండేవారి అన్ని వివరాలను రికార్డు చేయాలని అన్నారు. ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వసతిగృహాల సూపరింటెండెంట్లు, వార్డెన్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శిశుగృహలోని శిశువుల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలూ కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. బాలసదనం పాతభవనం స్థానంలో నూతన భవన నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. హాస్టళ్లల్లో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయట ఆహారం హాస్టల్లోకి రానివ్వొద్దన్నారు. విద్యార్థులను కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతరం బ్రిడ్జ్ పనులు త్వరగా పూర్తిచేయాలి

- ఎంపీ అరవింద్ ప్రత్యేక చొరవ చూపాలి
- కాంటెస్టెడ్ ఎమ్మెల్యే దూడ మహిపాల్



జగిత్యాల, అక్టోబర్24(ప్రజాజ్యోతి):
జగిత్యాల మండల పరిధిలోని అనంతరం బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలని గురువారం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే దూడ మహిపాల్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల నుండి ధర్మపురి వరకు నేషనల్ హైవే ప్రధాన రహదారిగా కావడం త్వరగా ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాల సమయంలో ఈ రోడ్డు వరదతో బ్రిడ్జి మొత్తం మునిగిపోవడం జరుగుతుందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు తార్కాలిక మరమ్మతులు చేపడుతున్నారు. ఈ బ్రిడ్జి విషయమై గతంలో ఎంపీ అరవింద్ కి లేక రాశాను అన్నారు. రోడ్డు పనులు జరుగుతున్నప్పటికీ తార్కాలిక రోడ్డు చిన్నగా ఉండడంతో పక్కన లైట్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నానన్నారు. తార్కాలికంగా అక్కడ లైట్లు ఏర్పాటు చేసి పనులు త్వరగా పూర్తిచేయాలని దూడ మహిపాల్ కోరారు.

# ఆపన్న హస్తం అందించరూ...

## అచేతన స్థితిలో ఇంటి పెద్ద.. దీనస్థితిలో కుటుంబం



హుజురాబాద్, అక్టోబర్ 24,ప్రజాజ్యోతి:
అసలే రెక్కాడితే డొక్కాడని కుటుంబం అతనిది. ఆ కుటుంబానికి పెద్దదిక్కు అయిన వ్యక్తి ఒక్కసారిగా ఆచేతన స్థితిలో పడి ఉండడంతో కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోయి ఏమి చేయాలో పాలు పోవడం లేదు. హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన కొలిపాక సమ్మయ్య కుటుంబము దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది. వివరాలలోకి వెళ్తే%ా% పెద్దపాపయ్యపల్లె గ్రామానికి చెందిన కొలిపాక సమ్మయ్య శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో నివసిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కుమారులు ప్రశాంత్, అజయ్. సమ్మయ్య మొలంగూరు గ్రామంలోని ఒక ప్రైవేట్ సీడ్ కంపెనీలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. రోజు వలె పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన క్రమంలో అనుకోకుండా ఉదయం తన భార్య లేపే క్రమంలో స్పందన లేకపోయేసరికి హుటాహుటిన హన్మకొండలోని ఎన్ఎస్ఆర్ ఆసుపత్రికి తీసుకువెళ్లిన క్రమంలో డాక్టర్లు పరీక్షించి తనకి మెదడులో రక్తం గడ్డ కట్టిందని.. ఆపరేషన్ కి చాలా డబ్బులు అవసరం అవుతాయని చెప్పారు. ఈ క్రమంలో దాదాపు ఇప్పటికీ అక్షరాల తొమ్మిది లక్షలు ఖర్చు అయ్యాయని, ఇంకా మా దగ్గర స్తోమత లేక దాతల కోసం ఎదురుచూస్తున్నామని, దయతలచి మా నాన్నని బ్రతికించగలరని చేతులు జోడించి వేడుకుంటున్నామని అతని కుమారులు, భార్య వేడుకుంటున్నారు. ఎవరైనా పెద్ద మనసుతో దాతలు ఫోన్ పే ద్వారాగాని, గూగుల్ పే ద్వారా గాని ఈ క్రింది నెంబర్లకు డబ్బులు పంపగలరని వేడుకున్నారు. కొలిపాక సమ్మయ్య 9866563952, కొలిపాక ప్రశాంత్ 9704550975,కొలిపాక అజయ్ 9000146828 కి డబ్బులు పంపి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం

- ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల, అక్టోబర్ 24(ప్రజాజ్యోతి):
అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు గురువారం కోరుట్ల పట్టణంలోని జిఎస్ గార్డెన్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి 28 లక్షల 4వేల రూపాయల విలువ గల 72 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చుయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు, తోపాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల అంజిరెడ్డి, మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్ప నర్సయ్య, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు



మచ్చ కవిత, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, వార్డు కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం,జిందం లక్ష్మీనారాయణ, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, సంఘ లింగం, మ్యాకల నర్సయ్య, ఎంభేరి సత్యనారాయణ, చిటిమేల్లి రంజిత్ గుప్తా ,రిజ్వాన్ పాషా, ఏ ఆర్ అక్బర్, సోగ్రాభి, చిలువేరి విజయ్, తెడ్డు విజయ్, రూపాలత అశోక్, శ్రీరాముల అమరేందర్, కండ్లె నరేష్ ,జగనాథ్ లక్ష్మణ్, వాసిద్, ఆయుబ్, నర్సయ్య, కరుణాకర్ రావు, నరేష్, నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## యువతకోసం స్వచ్ఛందంగా కోచింగ్ సెంటర్లు

- చట్ట సభలో నిరుద్యోగుల గొంతుకనవుతా..
- ప్రతి ఒక్కరు నవంబరు 6లోపు తమ ఓటు నమోదు చేసుకోవాలి
- సిద్ధిపేటలో ఉచిత ఓటరు నమోదు కార్యాలయాన్ని ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:
రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గళమెత్తుతానని పట్టబద్రుల



ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఉచిత ఓటరు నమోదు కార్యాలయం ను ప్రారంభించారు.అనంతరం పలువురు పట్టభద్రులను కలసి రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.. 2021 నాటికి లేదా అంతకు ముందు పట్టభద్రులై ఉన్నవారు.వచ్చే నెల నవంబర్ 6 వరకు పట్టభద్రులు ఓటరుగా ఎన్రోల్ చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు నమోదు సులభతరం చేసేందుకు ఇప్పటికే మిస్డ్ కాల్ క్యాంపియన్ ప్రారంభించినట్టు వెల్లడించారు.. ప్రతి నియోజకవర్గ పరిధిలో తమ ప్రతినిధులు కేంద్రాలు ఏర్పాటు చేసి అందుబాటులో ఉంటారని, ఓటర్ గా ఎన్రోల్ చేసుకోవాలనుకునే వారు అప్లికేషన్ తో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు తమ ప్రతినిధులకు అందజేస్తే వారే ఆన్లైన్ లో ఎన్రోల్ చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ అవకాశాన్ని



పట్టభద్రులు అందరూ వినియోగించుకోవాలని కోరారు.కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో లక్షలాదిమంది పట్టభద్రులు ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో వరకు 1.97 లక్షల మంది మాత్రమే ఓటర్లుగా తమ పేరును నమోదు చేయించుకున్నారని అన్నారు. గత ఎన్నికల్లో 1.07 లక్షల మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు.అదే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదై, మెజారిటీ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకుంటారని అన్నారు.గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు రాజకీయాలకే సమయం కేటాయించారు తప్ప నిరుద్యోగులు గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగులకు అండగా నిలిచి ప్రభుత్వానికి ,పట్టభద్రులకు వారధిగా నిలిచి వారి సమస్యలు పరిష్కరించేందుకుకృషి చేస్తానని వెల్లడించారు.

## రేకుర్తిలో కబ్జాకుగురైన ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

### -సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని రేకుర్తి శివారులో గల




55సర్వేనెంబర్ లో అన్యాక్రాంతంగా కబ్జాలకు గురైందని దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని ప్రభుత్వ భూమి కాపాడాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి,సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు ఒకసంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.కరీంనగర్ మేయర్ సునీల్ రావు తన అధికారాన్ని అడ్డుపెట్టుకుని 55 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూమిని అదేవిధంగా స్మశాన వాటికకు సంబంధించిన భూమిని కబ్జా చేశాడని ఆరోపణలు వస్తున్నాయని ఇది దుర్మార్గమని కబ్జాదారులు ఎంతటి వారైనా శిక్షించాలని వారు కోరారు. మేయర్ ఈ సర్వే నంబర్ లోని భూమిని కబ్జాకు పాల్పడనట్లయితే పత్రికా ముఖంగా వచ్చి ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. ఈ యొక్క సర్వే నంబర్లు స్మశాన వాటిక స్నానాపు గదులు,బోరు ఇతర పనుల కోసం గత గ్రామపంచాయతీ 15 లక్షల రూపాయలను కూడా మంజూరు చేసిందని దీనిని కూడా లెక్క చేయకుండా కబ్జాలు చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన ప్రభుత్వ భూములను ప్రజా ప్రతినిధులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గత ప్రభుత్వ హాయంలో దిగమింగారని చెరువులను, కుంటలను, పరం పోగు, ఎస్ ఆర్ ఎస్ పి భూములను సైతం వదలకుండా అక్రమలకు గురి చేశారని కరీంనగర్ ఆనుకుని ఉన్న బొమ్మకల్, సీతారాంపూర్, ఆరేపల్లి,తీగల గుంటపల్లి,నగునూరు,చింతకుంట, కమాన్ పూర్, కొత్తపెల్లి, పద్మనగర్ గ్రామాలను పూర్తిగా కబ్జాలమయం చేసి దిగమింగారని ఆరోపించారు. కరీంనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా అక్రమనకు గురైన భూములను వెంటనే రెవెన్యూ అధికారులు పర్యవేక్షించి ప్రభుత్వ భూమిని కబ్జాదారులనుండి లాక్కొని పేద ప్రజలకు పంచాలని కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. లేనిపక్షంలో ప్రజలను ఐక్యం చేసి ప్రభుత్వ భూములను సిపిఐ ఆధ్వర్యంలో అక్రమించి ఇండ్లు లేని పేద ప్రజలకు పంచుతామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

## పట్టభద్రులారా ఆదరించి గెలిపించండి

- చిత్తశుద్ధితో పెద్దన్నలా సేవాచేస్తా...
- న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకొస్తా..
- ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పై మండలిలో గళం విప్పుతా.
- నవంబరు 06 ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలి
- ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపిస్తే నిరుద్యోగ పట్ట భద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పెద్దన్నలా పని చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాల, జూనియర్ ,డిగ్రీ కళాశాలలతో పాటు, బార్






అసోసియేషన్ సమావేశమాయ్యారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ప్రకటించాలని కోరారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి రక్షణ కోసం అడ్వకేట్ ప్రొటెక్ట్ యాక్ట్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని,న్యాయవాద వృత్తిలోకి విచ్చేసిన యువ న్యాయవాదులకు 5 వేలు గౌరవేతన కోసం కృషి చేస్థానని వెల్లడించారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాను 34 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించడం తో పాటు చాలా మంది విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించడం జరిగిందని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ఉద్యోగులు నిరుద్యోగులు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు అవకాశం కల్పిస్తే ఉద్యోగ-నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రజాసేవ చేయడానికి తను మంచి ఆలోచన తో రాజకీయాల్లోకి వస్తున్నట్టు వెల్లడించారు.తనకు ఒకసారి అవకాశం కల్పించి ఆధారిస్తే విద్యారంగ సమస్యలపై మండలిలో గలమేత్తుతనని పునరుద్ఘాటించారు. పట్టభద్రుల ఓట్లతో గెలిచిన రాజకీయ నాయకులు వారి సమస్యలు గాలికి వదిలేసారని వారిని పట్టించుకోవడంలేదని. ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని నిరుద్యోగులంతా నిరాశ నిస్పృహలతో ఇబ్బందులు వేరుకుంటున్నారని.. డిగ్రీలు, పీజీ లు , బీఈడీలు పీహెచ్డీ లు చేసిన ఉద్యోగాలు రావడంలేదని 1998 డిఎస్సి వాళ్ళు కూడా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని వారి కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయిస్తానని అన్నారు.తాను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచర్లకు హెల్త్ కార్డుల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు.ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలకు ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలువిద్యార్థులకు స్కాలర్షిప్ లు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.విద్యాశాఖలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఈఓ, డిప్యూటీ డిఈఓలు ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.మాడల్ స్కూల్, గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు గెస్ట్ ,పార్ట్ టైం లెక్చరర్లకు 010 జీఓ ప్రకారం వేతనాలు అందుచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని యూనివర్సిటీలో ఇంకా బ్లాక్ బోర్డులపైనే పాఠాలు చెబుతున్నారని ప్రతి ఒక్క ప్రొఫెసర్ కు ఒక ల్యాప్ టాప్ అవసరం ఉందని అన్నారు. గత ఎన్నికల్లో 1లక్ష ,97 వేల ఓట్లకు కేవలం 1లక్ష 7వేల మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. ఓటరు నమోదు పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు వెల్లడించారు ఈసారి 6 లక్షల ఓటరు నమోదు టార్గెట్ గా పనిచేస్తున్నామని అన్నారు.. . ప్రతి ఒక పట్టభద్రుడు నవంబర్ 06 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

## పార్టీలో పనిచేసే వారికి గుర్తింపు

### గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్, అక్టోబర్ 24( ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ పార్టీ కోసం అంకిత భావంతో పని చేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు



లభిస్తుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించబడ్డ అన్నయ్య గౌడ్ పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అన్నయ్య నియమాకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా ఇలా కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సముచిత న్యాయం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలోపెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి సునీల్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు గంగుల సంతోష్, గౌడ సంఘం నాయకులు పడాల సతీష్ గౌడ్ పాల్గొన్నారు.

## సిహెచ్పిలో సహపంక్తి భోజనాలు

ఇల్లందు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సిహెచ్పి శ్రీ దుర్గా భవాని మాత ఆలయ కమిటి ఆధ్వర్యంలో గురువారం దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని సహపంక్తి



భోజనాలను జియం జాన్ ఆనంద్, అధికారి క్రిస్టఫర్ లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, వర్క్ షాపు డిజియం నాగరాజు నాయక్, ఇంజనీర్ పవన్, స్టోర్ ఇంచార్జ్ నాగేశ్వరరావు, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు, అలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జెకె5 ఓసిలో పర్యటించిన సివిల్ ట్రైని అధికారులు

ఇల్లందు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె5 ఓసిలో గురువారం సివిల్ ట్రైని అధికారులు పర్యటించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్ వ్యూ పాయింట్ నుండి ఓసి





పని స్థలాల వివరించారు. అనంతరం వారు ఓసిలోని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులు, సింగరేణి సంస్థ పర్యావరణ పరిరక్షణకు అవలంభిస్తున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా డంప్ యార్డ్ పై ఉన్న ప్లాంటేషన్, సైట్ ఆఫీసులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఇయస్ తేజస్విని, ఐఎఫ్ఎస్ విపుల్ సింఘూల్, ఐఆర్ఎస్ అనిత మీనా, ఐఎఎస్ అల్తమష్ ఘజి, సర్వే అధికారి నాగేశ్వరరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ

టేకులపల్లి, అక్టోబర్ 25,ప్రజాజ్యోతి : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేఖిస్తు ఈనెల 25వతేదీన జాతీయ మాల మాహనాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్యర్యంలో తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయలని టేకులపల్లి మండల మాలమహానాడు



అధ్యక్షులు కర్లపూడి సుందర్ పాల్ తెలియజేశారు. అనంతరం పాదయాత్ర ఈనెల 25వ తేదీన భద్రాచలంలో ప్రారంభమై 27వతేదీన టేకులపల్లి మండలం సులానగర్ పాదయాత్రగా వస్తారని వారు తెలిపారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామము నుండి మాలలు అందరూ కలిసి ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా టేకులపల్లి మండల మాల మహానాడు అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమలోమాజీ ఎంపీటీసీ ఉండేటి ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య,దేవరాజు,తోడేటి యాకోబు,కొట్టే సురేష్, కుమ్మరి కిరణ్,బల్లెంప్రకాశం, కాలే ప్రసాద్,రాసమళ్ళ నరసయ్య,మీసాల ఆదాము , బల్లెం పుష్పరాజ్,గారే పృధ్వి , పల్లిఅశోక్,ఊళ్ళోజీ ఉదయ్, కోప్పుల లక్ష్మీప్రసాద్,కర్లపూడి సునీల్,కొప్పులసురేష్ బాబు, గుంటి భాస్కర్,దమళ్ళ చెన్నయ,తదితరులు పాల్గోన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

జూలూరుపాడు, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి: జూలూరుపాడు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో చీపురుగూడెం విలేజ్ నందు ఆర్థిక అక్షరాస్యత యం వి రూరల్ ఫోక్ ఆర్ట్ఆర్గనైజేషన్ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో భాగంగా బ్యాంకు పథకాలపై బ్యాంకు స్కీమ్స్ పై బ్యాంకు రుణాలపై సామాజిక భద్రత పథకాలు ఎస్బిఐ జనరల్.ఇన్సూరెన్స్ పథకాలు డిజిటల్ సేవలు సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి ముఖ్యంగా పచ్చదనం పరిశుభ్రత స్వచ్ఛత సేవ గురించి పరిసరాల పరిశుభ్రత గ్రామమంతగా పరిశుభ్రంగా ఉండాలని అంశాల గురించి కూడా గ్రామీణ వికాస బ్యాంకు వారు.తెలియజేశారు ఈ కార్యక్రమానికి బ్యాంకు మేనేజర్ సురేష్ ఫీల్డ్ ఆఫీసర్ కొమురయ్య.బుర్రకథ కళాజాత బృందం విజయ్ ప్రతాప్ ప్రేమ్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# అధిక ధరలకు మద్యం అమ్మకాలు..

### వైన్ షాప్ తో సిండికేట్ అయ్యి బెల్ షాపులో అమ్మకాలు...
### సిండికేట్ దందా నిర్వహించే షాపులపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన డిమాండ్..!

టేకులపల్లి,అక్టోబర్24,ప్రజాజ్యోతి : ఇల్లందు నియోజకవర్గంలోని ప్రతి మండలాలలో అధిక రేట్లకు మద్యాన్ని వికరిస్తున్నారని సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన ఇల్లందు ఎక్సైజ్ శాఖ ఎస్ఐ అచ్చరావుకు ఆ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ మాట్లాడుతూ ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలోని మండలాలలో మద్యం అమ్మకాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయని వారు ఆరోపించారు. వైన్ షాపులా గోడౌన్ లో క్రయవిక్రయాలు జరగకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తూట్లు పోడుస్తూ వారు గోడౌన్ లోనే క్రయవిక్రయాలు జరుపుతున్నారని వారు ఆరోపించారు. సిండికేట్ వ్యవస్థ ఎమ్మార్పీ ధరలను అధిగమిస్తూ ఒక్కొక్క కోటర్ బాటిల్, బీర్బాటిల్ పై సుమారు 50 నుండి 60 రూపాయల వరకు అదనంగా మద్యం ప్రియుల నుండి వసూలు చేస్తున్నారాని వారు తెలిపారు. మద్యం అధిక ధరలకు విక్రయించడం వల్ల గిరిజన ఆదివాసి బిడ్డలు దళిత కూలీ, నాలి, వ్యవసాయ కార్మిక ఇతర సామాజిక వర్గాలప్రజలపై అధిక భారం పడుతుందని వారు ఆరోపించారు.ఇల్లందుఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న అన్నిమండలాలు పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న అక్కడ 1/ 70 యాక్ట్ ,పీసాచట్టాలు అమలులో ఉన్న ఈ చట్టాలకు విరుద్ధంగాగ్రామపంచాయతీలలో ప్రతి మారుమూల ప్రాంతాలలో బెల్టు షాపుల ద్వారా నిరక్షరాశులయిన అమాయక గిరిజనులను ఆసరా చేసుకొని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు.మారుమూల గ్రామాలలో సైతం అర్ధరాత్రి సమయాల్లో కూడా మద్యం దొరకడం వలన గ్రామ ప్రజలు ప్రధానంగా యువకులు అధికంగా మధ్యానికి బానిసలై గ్రామాలలో గొడవలకు దారి తీస్తుంది అని ఆరోపించారు.ఇప్పటికైనా వైన్ షాపుల సిండికేట్ వ్యవస్థ లేకుండా చేసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులలో ఎమ్మార్పీ ధరలకే ప్రజలకు



మద్యాన్ని చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి వైన్ షాపులలో అన్ని రకాల మద్యాన్ని బాటిళ్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు.లేని యెడల సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్,నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు నాయక్,రమేష్ నాయక్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థినులకు చెక్కుల అందజేత


భద్రాచలం, అక్టోబర్ 24 ప్రజాజ్యోతి : గిరిజన సంక్షేమశాఖ గురుకులం పాఠశాల, కళాశాలల్లో చదివి నీట్ ఎంట్రన్స్ పరీక్ష రాసి అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థినులను ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం తన చాంబర్ లో ప్రత్యేకంగా అభినందించి ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ కింద ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున చెక్కులను అందజేశారు. గుండాల మండలానికి కి చెందిన వజ్రా వీరకుమారి ఎస్టీ ర్యాంక్ 267, అలిండియా ర్యాంక్ 217,529, స్టేట్ర్యాంక్ 3192, ఏటూరు నాగారం మండలానికి చెందిన కుడుముల సాత్విక ఎస్టీ ర్యాంక్ 471, ఆలిండియా ర్యాంకు 265500, స్టేట్ ర్యాంక్ 4675, వెంకటాపురం మండలానికి చెందిన పూనెం గీతాంజలి ఎస్టీ ర్యాంక్ 411, ఆలిండియా ర్యాంకు 253182, స్టేట్ ర్యాంక్ 4274, గుండాలకు చెందిన ఇర్పా అమృత తరణి ఎస్టీ ర్యాంక్ 453, ఆలిండియా ర్యాంక్ 262251, స్టేట్ ర్యాంక్ 8340 సాధించి ఎంబీబీఎస్ సీట్లు దక్కించుకున్నారని, వారు వైద్యవృత్తిలో శిక్షణ పొంది పలువురికి వైద్యసహాయం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో



జనరల్ డేవిడ్రాజ్, సున్నం రాంబాబు, ఖమ్మం డీడీ విజయలక్ష్మి, ఆర్సీవో నాగార్జునరావు, ఏసీఎంవో రమణయ్య, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాలలో అయోడిన్ పై అవగాహన

టేకులపల్లి,అక్టోబర్24, ప్రజాజ్యోతి : మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో గురువారం బద్దుతండా



ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోపిల్లలకు, ఉపాధ్యాయులకు అయోడిన్ పై అవగాహన కార్యక్రమం, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే మానవ శరీరానికి సూక్ష్మ పోషకం అయిన అయోడిన్ ఎంతో ముఖ్యమని అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్ గ్రంధి పనిచేయక థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి అవ్వదని తద్వారా శరీరంలో జీవక్రియలు తగ్గిపోయి ఆహారం శక్తిగా మారి ఖర్చయిపోకుండా కొవ్వుగా నిలవజేయబడి బరువు పెరుగుతారని అలాగే గర్భధారణ సమస్యలు, బలహీనత,అలసట,జుట్టు ఊడిపోవడం చర్మం పొడి బారిపోవడం పిల్లల్లో వయసుకు తగ్గ చురుకుదనం లేకపోవడం, పెరుగుదల లోపం, జ్ఞాపక శక్తి తగ్గడం, చదువులో ఆటల్లో ప్రతిభ చూపలేకపోవడం పుట్టుకతో చెవుడు, మూగతనం, మరుగుజ్జుతనం, కండరాలు బిగుసుకుపోవడం,గాయిటర్ వ్యాధి వంటి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున భారత ప్రభుత్వం అయోడిన్ చేర్చిన ఉప్పుని మాత్రమే అమ్మాలని ఆదేశించిందని అందుకని ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు నిర్ధారించే లోగో ఉన్న ఉప్పు ప్యాకెట్ మాత్రమే కొనుగోలు చేయాలని దీనితోపాటు సహజంగా అయోడిన్ లభించే ఆహార పదార్థాలైన సముద్రపు చేపలు రొయ్యలు గుడ్లు,పాలు,పాల పదార్థాలు అన్ని రకాల తాజా ఆకుకూరలు కాయకూరలు తదితర ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా కూడా అయోడిన్ లోపం రాకుండా నివారించుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశాంత్ కృష్ణవా,ఆరోగ్య విస్తరణ అధికారి దేవా,సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, ఆరోగ్య సహాయకురాలు స్వప్న స్టాఫ్ నర్స్ భవాని ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు కవితా,మంగమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా జాతీయ నేతలతో నియోజకవర్గ కోఆర్డినేటర్ రాము

బూర్గంపాడు,అక్టోబర్ 24, ప్రజాజ్యోతి హైదరాబాద్ లోని హోటల్ గోల్కొండ వేదికగా జరిగిన



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సోషల్ మీడియా సమావేశానికి విచ్చేసిన జాతీయ నేతలను గురువారం పినపాక నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము మర్యాదపూర్వకంగా కలిశారు. సోషల్ మీడియా జాతీయ చైర్మన్ సుప్రియ శ్రీ నెట్ , తెలంగాణ రాష్ట్ర టెలి కమ్యూనికేషన్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్ ల తో మర్యాదపూర్వక భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా తీసుకెళ్లేందుకు మండలాల వారిగా కోఆర్డినేట్ చేసుకున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ప్రతిపక్ష పార్టీల నుండి వచ్చే విమర్శలను తిప్పి కొట్టే క్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా మండల కోఆర్డినేటర్లతో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం చేసేందుకు శ్రేయ శక్తులు కృషి చేస్తున్నానని తెలిపారు. కాగా రాష్ట్ర స్థాయి సోషల్ మీడియా సమావేశంలో జరిగిన పలు అంశాలను ఆయన ప్రస్తావించారు

నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు మండల కోఆర్డినేటర్లకు 5 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు స్మార్ట్ కార్డు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారని ఆయన పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో పాటు నియోజకవర్గాల శాసనసభ్యుల కు కోఆర్డినేటర్ సమన్వయం చేసుకునేలా తక్షణ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు సమావేశంలో పేర్కొన్నారని ఆయన తెలియజేశారు

## భద్రాచలం ఎంవీఐగా సంగం వెంకటపుల్లయ్య

భద్రాచలం, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి : భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ గా సంగెం వెంకటపుల్లయ్య గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన కిషన్ పదవీవిరమణ చేయడంతో ఆయన స్థానంలో సత్తుపల్లిలో పనిచేస్తున్న వెంకటపుల్లయ్య భద్రాచలం ఎంవీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో వాహనదారులతో అవగాహన సదస్సు నిర్వహించి వాహనదారులు వాహన నిబంధనలు పాటించాలని, అన్ని పత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## టిజిటి ఔట్సోర్సింగ్ ఉద్యోగానికి దరఖాస్తు ఆహ్వానం

ఇల్లందు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి: తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ఇల్లందు బాలుర-1 లో ఖాళీగా ఉన్న టిజిటి ఔట్సోర్సింగ్ ఉద్యోగానికి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ భీమనపల్లి కృష్ణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. టిజిటి ఇంగ్లీష్, టిజిటి సోషల్ విభాగాలలో ఖాళీలు ఉన్నాయని, సంబంధిత సబ్జెక్టులలో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, బిఈడి, టెట్ అర్హత కలిగి ఉండాలని కోరారు. తెలంగాణ మైనారిటీస్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ (టిజియంఆర్ఈఐఎస్) నందు టీచింగ్ లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్య ఇవ్వడం జరుగుతుందని, 18 నుంచి 44 సంవత్సరాల వయస్సు ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ లతో పాటు ఈ నెల 28 సాయంత్రం 4 గంటల వరకు ఇల్లందు తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ నందు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9515523864, 9110360408, 9866140158 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, అక్టోబరు 24 ప్రజాజ్యోతి : భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు.



తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, అరగింపు, సేవాకాలం, నిత్యహెామాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి ఎక్స్ లెంట్ విద్యార్థి ప్రతిభ

జూరురుపాడ్ అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ) మండల కేంద్రం లోని పాపుకొల్లు రోడ్ సాయి ఎక్స్ లెంట్ విద్యార్థి అయినా సోడెం నరేందర్ నాథ్ భగవత్ 4వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆగష్టు 23, 24, 25 తేదీలలో జరిగిన జాతీయ స్థాయి యోగా పోటీల్లో ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. బహుమతి ప్రధానోత్సవం అక్టోబర్ 21 న కొత్తగూడెం లోని శారదా విద్యాకుటీర్ నందు ఆర్గనైజర్



గుమలాపురం సత్య నారాయణ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా సాయి ఎక్స్ లెంట్ అకాడమిక్ డైరెక్టర్ అయినా గోలి వీరభద్రం మరియు సుజాత మరియు ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోలి వీర భద్రం మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆరోగ్య పరంగా మరియు శరీర ధృడత్వం ఉండాలి అంటే యోగ ఎంతో అవసరమని ప్రస్తుత రోజుల్లో విద్యార్థుల యొక్క జీవితం యంత్రికంగా కొనసాగుతుందని, పూర్వకాలంలో లాగా ఆటలు లేవని దానివల్ల చిన్నతనంలోనే ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఈ ఆరోగ్య సమస్యలను అధికమించాలంటే తప్పనిసరిగా విద్యార్థులు యోగా చేస్తూ ప్రతియొక్క విద్యార్థి తన ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు అదే విధంగా నరేందర్ కు మరియు తల్లిదండ్రులైన శ్రీరామ్, అరుణ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ సుజాత మాట్లాడుతూ సాయి ఎక్స్ లెంట్ స్కూల్ నందు యోగా క్లాసులు నిర్వహించడంతో పాటు ప్రతి విద్యార్థి చదువుతో పాటు వారి ఆరోగ్యం పై దృష్టి పెట్టి చదువులో నవోదయ, గురుకులాలకు కోచింగ్ ఇస్తూ పేద విద్యార్థులకు నిత్య అండదండలు ఉంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందమైన శివ కుమారి, అనిత, నబీన, జమున, సాహితి, దుర్గా భవాని, భాను నవ్య, హరిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఏటీఎంలా

# మూసీ సుందరీకరణ

విమర్శించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంటూ ÷ర్ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. మూసీ నది సుందరీకరణ కోసం లక్షన్నర కోట్లు అప్పు చేస్తే ఆ భారం ఎవరిపై పడుతుందని కాంగ్రెస్ సర్కార్‌ను బండి సంజయ్ నిలదీశారు. ఇప్పటికే



రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్నారు. వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారని ఆందోళన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసిందని విమర్శించారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని చెబుతూనే.. కాంగ్రెస్ దోపిడీకి, పేదల ఇళ్ల కూల్చివేతలకు తాము వ్యతిరేకం అని బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుకు నిరసనగా శుక్రవారం నాడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తామని ప్రకటించారు కేంద్ర మంత్రి. మూసీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ బీజేపీ నాయకత్వంలో శుక్రవారం నాడు మహాధర్నా చేపట్టనున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడి నాయకత్వంలో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొననున్నట్లు సమాచారం. మూసీ సుందరీకరణ పేరుతో ప్రజల ఇళ్లను కూల్చొద్దని డిమాండ్ చేస్తోంది బీజేపీ. అదే సమయంలో మూసీ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు ఆ పార్టీ నేతలు. మూసీ పునరుజ్జీవానికి ఇళ్లు కూల్చడం దేనికని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. మూసీ విషయంలో ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తున్న తీరును భాజపా ఖండిస్తోందన్నారు. భాజపా ఎప్పుడూ పేదల పక్షానే ఉంటుందని స్పష్టం చేశారు. డీపీఆర్ లేకుండా మార్కింగ్ ఎట్లా చేస్తావ్ రేవంత్.. నిన్ను ఎన్నుకుంటే పేదల బతుకు ఇట్లా ఆగం చేస్తావా? గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరిట క్రమబద్ధీకరణ చేసింది. వాటిని భారాస స్థిరాస్తి వ్యాపారులు పేదలకు విక్రయించారు. మళ్లీ ఇప్పుడు ఆ పార్టీ నేతలే మొసలి కన్నీరు కారుస్తున్నారు. చెరువులన్నీ క్లీన్ చేయండి అభినందిస్తాం. డ్రైనేజీ నీరు మూసీలో కలవకుండా చూడండి. మూసీ ప్రక్షాళనకు మేం వ్యతిరేకం కాదు. అందులో విష రసాయనాలు కలుస్తున్నాయి. వాటిని అరికట్టి డైవర్షన్ చెయ్యి చాలు. ఎక్కడైనా ఎస్టీపీలు పనిచేస్తున్నాయా? పనిచేస్తే ఇంకా దుర్గంధం ఎందుకుంది. గత సీఎం హుస్సేన్ సాగర్‌ను ఎందుకు బాగు చేయలేదు. సచివాలయం బఫర్ జోన్‌లో కట్టలేదా? పేదల ఉసురు మంచిది కాదు.. బుల్డోజర్లకు అడ్డంగా పడుకుంటాం. శుక్రవారం జరిగే మహాధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి' అని ఈటల పిలుపునిచ్చారు.

# విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన సరికాదు

విద్యుత్ ఛార్జీలు ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,200 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపు కోసం విద్యుత్ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. వాటిని వెంటనే తిరస్కరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలపై విద్యుత్తు నియంత్రణ మండలి గురువారం నిజామాబాద్ కలెక్టరేట్ చేపట్టిన బహిరంగ విచారణలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, విజి గౌడ్ తదితరులు పాల్గొని కమిషన్ సభ్యుల ముందు తమ వాదనలు వినిపించారు. ఈ వసందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ..ఇళ్లకు వాడుకునే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు ఫిక్సడు ఛార్జీని ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తుండగా దాన్ని రూ.50 కి పెంచాలని డిస్కంలు కోరటం సరికాదన్నారు. ఇటీవల కాలంలో విద్యుత్ వినియోగం అనేది చాలా పెరిగిపోయింది. ఎండాకాలం వచ్చిదంటే చాలు 300యూనిట్ల విద్యు త్ వినియోగం సాధారణమైందని పేర్కొన్నారు. ఇది ప్రజలపై పెను భారం మోపుతుంది. వారిని ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. 300 యూనిట్లు పై వాడే మధ్య తరగతి ప్రజలకు దీనివల్ల ప్రతి నెల వేల రూపాయల భారం పడుతుంది. ఇంత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచాలని ప్రతిపాదించటం సమంజసం కాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించిందని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ కేవలం ఒక వ్యాపార వస్తువుగా చూడటం దురదృష్టకరమన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. చిన్న పరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు ఇచ్చే కరెంట్ కు ఒకే విధమైన రేటు కట్టటమంటే ఒక విధంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు ఉరి వేస్తున్నట్లేనని అన్నారు. నిర్ణయం కారణంగా రాష్ట్రంలో ఉన్న ఎస్ఎంఎస్ఈ మొత్తం రోడ్డున పడే పరిస్థితి వస్తుంది. దాంతో లక్షల మంది ఉపాధి కోల్పోతారు. పరిశ్రమలన్నింటినీ ఒకే గాటున కట్టాలని భావించటం దుర్మా ర్గం. దీని కారణంగా సిరిసిల్ల, కాటేదాన్ సహా చాలా ప్రాంతాల్లో ప్రభుత్వం ఇచ్చే విద్యుత్ సబ్సిడీలు బంద్ అయ్యే పరిస్థితి ఉంటుంది దీంతో వేలాది మంది ఉపాధి పై ప్రభావం చూపుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో పారిశ్రామిక రంగంలో మందగమనం మొదలైంది. చాలా కంపెనీలు రాష్ట్రాన్ని వీడి వెళ్తున్నాయి. ఫాక్స్ కాన్ లాంటి సంస్థ తన కంపెనీ విస్తరణను విరమించుకుంది. లాంటి పరిస్థితుల్లో పరిశ్రమలను కాపాడుకోవటానికి వీలైనంత వరకు వారికి ప్రోత్సహాకాలు ఇవ్వాలి. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలు కూడా ఆగమయ్యే విధంగా విద్యుత్ ఛార్జీలను పెంచాలని ప్రయత్నిస్తోంది. ఉచిత విద్యుత్ భారాన్ని మధ్యతరగతి, చిన్న పరిశ్రమలు, భారీ పరిశ్రమలపై వేయాలని ఆలోచిస్తోంది. వారి ఆనాలోచిత నిర్ణయాల కారణంగా మొత్తం రాష్ట్ర అభివృద్ధి కుంటు పడే ప్రమాదం ఉంది. డిస్కంలు ప్రతిపాదించిన 9 ప్రతిపాదనలను తిరస్కరించాలి. డిస్కంలు చేస్తున్న ప్రతిపాదనల వెనుక ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వమే డిస్కంల పేరుతో ప్రజల నడ్డి విరిచేందుకు దొడ్డి దారిలో ప్రయత్నాలు చేస్తోందన్నారు. నిజానికి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అంటూ అధికారంలోకి వచ్చింది. ఎప్పుడు దాన్ని ఎలా అమలు చేయాలో తెలియక అసంబద్ధ నిర్ణయాలు తీసుకొంటోంది. ట్రూ అప్ ఛార్జీలు, తక్షణం విద్యుత్ ఛార్జీల పెంపు అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజలపై భారాన్ని మోపేందుకు తొందరపడుతోంది. కనుక ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుంది. ఇప్పటికే ఈ ప్రభుత్వం విద్యుత్ సరఫరా లో వైఫల్యం చెందటంతో ప్రజలు, రైతాంగం విసిగిపోయి ఉన్నారు. ఇ÷ద్యుత్ ఛార్జీల పెంపు ద్వారా జరిగే అనర్థాలను పరిగణలోకి తీసుకోకుండా ఈ ప్రభుత్వం మూర్ఖంగా వ్యవహరిస్తోంది.విద్యుత్ ను ప్రజల జీవనాడిగా ఉన్న ఒక ప్రాథమిక హక్కు గా భావించినప్పుడే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయి. రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ అంధకారం అవుతుందన్న విమర్శలకు దేశంలో ఎక్కడ లేని విధంగా 24 గంటల కరెంట్ ఇచ్చి అవన్నీ తప్పుడు ఆరోపణలని నిరూపించారు. ÷ష్ట్ర రైతాంగానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు నుంచి మొదలుకొని పారిశ్రామిక రంగానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేశాం. క్రమంలో కేసీఆర్ గారు విద్యుత్ రంగంలో ఎన్నో అవరోధాలను ఎదుర్కొని విజయాలు సాధించారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు 7 వేల మెగావాట్లు మాత్రమే ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 24 వేల మెగావాట్లకు తీసుకెళ్లారు. ÷ణ్యమైన విద్యుత్ అందించేందుకు ట్రాన్ ఫార్మర్లు, విద్యుత్ లైన్లను ఆధునీకరించారు.

# సమస్యల సాధనలో ముందుంటా.. అందరికి అండగా ఉంటా..

**22 సంవత్సరాలు గా ప్రవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారం కు కృషి**
**కరోన విపత్కర పరిస్థితుల్లో ప్రవేట్ టీచర్స్ కు అండగున్న**
**పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు**

జమ్మికుంట,అక్టోబర్24,ప్రజాజ్యోతి : నిరుద్యోగుల ఉద్యోగుల పట్టపద్రుల ఉన్న సమస్యల సాధనలో తనను గెలిపిస్తే ముందు ఉంటానని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్టపద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణం లోని కాకతీయ పాఠశాల , లోటస్ పాండ్ పాఠశాల , జి ఎస్ ఆర్, గౌతమి పాఠశాలలో ఆయన పట్టభద్రులతో మాట్లాడారు...ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని పట్టభద్రులంతా నవంబర్ 6 తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. 22 సంవత్సరాలుగా ట్రాస్మా సంస్థ ఫౌండర్ సభ్యుడిగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంలో ముందున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరోనా సమయంలో నెలకు 25 కిలోల సన్నబియ్యం 2000 రూపాయలు అప్పుడున్న ప్రభుత్వ పెద్దలను ఒప్పించి రాష్ట్రంలోని 1,82,000 మంది ప్రవేటు ఉపాధ్యాయులకు అందించేలా కృషి చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రభుత్వం వసూలు చేస్తున్న విద్యా సెస్సు ఇప్పటి వరకే కేంద్ర ప్రభుత్వ వద్ద కోట్లాది రూపాయలు వృధాగా ఉందని, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 10 లక్షల బీమా కోసం, 10లక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే గళం గా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు. నిరుద్యోగులకు కూడా అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వాలు వాటిని అమలు చేయడంలో మరిచిపోతున్నాయని పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే ప్రభుత్వం నుండి వాటిని వచ్చేలా ఒత్తిడి తీసుకొని వస్తానని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పైన వారి ఎమ్మెల్సీలు ఉండి పోరాటం చేస్తారని ప్రైవేటు ఉద్యోగుల , నిరుద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న తనలాంటివారు పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ముందుండి పోరాటం చేస్తానని అన్నారు. తాను పోటీలో ఉన్నది ఉన్న ఆస్తులను కాపాడుకోవడానికి కాదని, నిజాయితీగా తన వాళ్లకు సేవ చేయడానికి ముందుకు వచ్చానని అన్నారు. 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై



పోరాటం చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్య లపై పోరాటం చేసిన విషయం అందరికీ విధితమే అని అన్నారు. తాను ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్నట్లు తనకు అన్ని విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల మద్దతు ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా తమకు తెలిసిన పట్టభద్రుడు కూడా ఓటర్లుగా నమోదు చేయించాలని అలాగే మీ సమస్యలపై పోరాటం చేసే మీ వెన్నంటి ఉండే యాదగిరి శేఖర్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రావు తో పాటు, జమ్మికుంట కాకతీయ విద్యాసంస్థల అధినేత సుధాకర్ రావు, ట్రస్మా నాయకులు సంపత్ రావు, ప్రతాపరెడ్డి, మల్లారెడ్డి, వకులాభరణం వెంకటేశ్వర్లు, కోమల్ రెడ్డి, కృష్ణారెడ్డి, బత్తుల రాజ్ కుమార్, కోటేశ్వర్, మాడిశెట్టి ప్రసాద్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

## నేడే సింగరేణి కార్మికులకు

# దీపావళి బోనస్



రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు 93 వేల 750 రూపాయలు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40 వేల మంది కార్మికులకు వర్తిస్తుంది. జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు.

**దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు**

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున 93 వేల 750లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది.ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్, పర్సనల్ ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాణాసంచా దుకాణాలకు లైసెన్స్ తప్పనిసరి

రూ.66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు కమిషనర్ ప్రకటించారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలని కమిషనర్ తెలిపారు. కాలనీలు, బస్తీలకు దూరంగా మైదానాలు, పెద్ద హాల్స్‌లో తగిన్న ÷ర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించారు.కొన్ని టపాసుల అమ్మకాలపై నిషేధం ఉందని, వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాదారుల తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణలో పెట్టుబడులకు జర్మనీ ఆసక్తి

జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కలిసి పెట్టుబడులపై మంత్రితో చర్చించారు. ఫార్మా ఉత్పత్తులు, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వాములు కావడం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చించారు. సులభతర వాణిజ్య విధానాలు, తక్షణ అనుమతుల జారీలో తెలంగాణ అగ్రగామిగా ఉందని ఈ సందర్భంగా జర్మనీ బృందానికి శ్రీధర్ బాబు తెలిపారు. నూతన ఆవిష్కరణలు, ఆధునిక పరిశోధనలను ప్రోత్సహించే విధంగా ప్రపంచ స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించామన్నారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణ ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందన్నారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు. హైదరాబాద్‌లో జరిగే బయో ఆసియా-2025 సదస్సుకు హాజరు కావాలని శ్రీధర్ బాబు.. ప్రతినిధుల బృందాన్ని కోరారు. రైన్‌ల్యాండ్, తెలంగాణ రాష్ట్రాలు ఇకపై పరస్పర సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రైన్‌ల్యాండ్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని మంత్రి డానియెల్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది.

## రాహుల్ ఆలోచనలకు భిన్నంగా

# రాష్ట్ర కాంగ్రెస్

జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు.



కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కొన్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నేను ప్రపోజ్ చేశారు. ఎవరి అండదండలు చూసుకొని సంతోష్ మా నాయకుడిని చంపాడు అంటూ ఆయన ప్రశ్నలు కురిపించారు. అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌పై కూడా జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ పార్టీ పుట్టిందే మా ఇంట్లో అంటున్నాడు. మీ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ పుడితే పరాయి ఇంటికి ఎందుకు వెళ్ళాడు. సంజయ్ ఎప్పుడైనా కాంగ్రెస్ పార్టీకి ఓటేశాడా.. నేను రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. సంజయ్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారు. ఇందిరా గాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరాడు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడు. అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చాడు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీలో చేరతామంటే ప్రజాస్వామ్యం ఉంటుందా. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిన కేసీఆర్ పరిస్థితి ఏమయిందని అంటూ వ్యాఖ్యలు చేశారు. అలాగే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పైనా ఎమ్మెల్సీ విరుచుకుపడ్డారు. భట్టికి ప్రతిపక్ష నేత హోదా పోవడానికి కారణం పోచారమన్నారు. పోచారం లాంటి వాడిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? పోచారం సలహాదారుడు ఏంటి. పార్టీ ఫిరాయింపుల క్రమబద్ధీకరణ విషయంలో పోచారం సలహాలు ఇవ్వగలడు అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.నేను నిద్రలేని రాత్రులు గడుపుతున్నాను. పార్టీని వదిలి వెళ్ళాలనే ఆలోచన చేయలేకపోతున్న. అవమానాలు భరించుకుంటూ ఉండాలా? రేవంత్ మా నాయకుడు. ఆయన్ని తప్పకుండా కలుస్తాను. కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన మా వ్యక్తిగతం అని పీసీసీ చీఫ్ భావిస్తే నేనేం చేయగలను. పార్టీ పట్ల గౌరవం లేకనే నేను ఇక్కడి దాకా వచ్చానా.. ఇప్పటికీ నాకు పార్టీపై గౌరవం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం సమర్థవంతంగా పని చేస్తోంది. నేను రాజకీయం చేయడం లేదు. సంజయ్ భుజాలు తడుముకుంటున్నాడు. మా పార్టీ నాయకుడిని చంపిన నిందితుడు సంజయ్ అనుచరుడు కాదని చెప్పగలరా.. సంజయ్ ఏ పార్టీలో ఉన్నాడో ఆయనకి క్లారిటీ లేదా.. దానం నాగేందర్‌కు ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని సమర్థించడం లేదు. నేను ఎప్పుడూ పార్టీ ఫిరాయించలేదు. నాకు నేనుగా మంత్రి పదవికి రాజీనామా చేశారు. పదేండ్లలో నేను పార్టీని నిలబెట్టాను. రాహుల్ ప్రధాని కావాల్సిందే. నామినేటెడ్ పదవులు మాకు ఇవ్వాలి. పార్టీలో మాదే ఆధిపత్యం ఉండాలి అంటే ఎలా. పార్టీ ఫిరాయించి ముసుగేసుకొని దౌర్జన్యం చేయడం బ్లాక్ మెయిల్ కాదా. నా మానసిక పరిస్థితి అర్థం చేసుకోండి. పార్టీ ఫిరాయింపులు జరిగాయో లేదో క్లారిటీ లేకుండా పోతుంది. నేను పార్టీకి అంతర్గతంగా లేఖ రాశాను. ఆవేదన భరించలేక బయటకి చెప్పుకుంటున్నానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.



## వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్


# యూనిట్

యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వే బ్జడెట్‌ను పెంచామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మరిన్ని తీసుకొస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి రూ.650 కోట్లు అవసరమని చెప్పారు. ఘట్‌కేసర్ వరకు ప్రస్తుతం ఎంఎంటీఎస్ సర్వీసు ఉందని.. అక్కడి నుంచి యాదాద్రి వరకు విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం సహకరించకున్నా ఎంఎంటీఎస్ సర్వీసును పొడిగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంపీలు సురేష్‌రెడ్డి, కావ్య, డీకే అరుణ, రఘునందన్‌రావు పాల్గొన్నారు. పలు సమస్యలను వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈదుల నాగులపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొల్లూరు, ఈదుల నాగులపల్లి రైల్వే బ్రిడ్జిని అభివృద్ధి చేయాలన్నారు. జర్నలిస్టులు, దివ్యాంగులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు.

## పరస్పర భద్రత సూత్రం ఆధారంగా

# ఒప్పందం

ఇరుదేశాల మధ్య సరిహద్దు పరిస్థితులను పునరుద్ధరించేందుకు ఇరుదేశాల మధ్య ఒప్పందం కుదిరింది. పెట్రోలింగ్, కీలక ప్రాంతాల్లో వ్యవహరించాల్సిన తీరుపై ఒప్పందంలో స్పష్టంగా ఉంది. కీలక ప్రాంతాల్లో పెట్రోలింగ్, పశువుల మేత విషయాల్లో ఏకాభిప్రాయం కుదిరింది. ఈ భేటీ ద్వారా సమస్య పరిష్కారాలకు అవకాశం దొరికింది. చర్చలు ఫలించాయి. చర్చలకు ఉండే శక్తి ఇదే' అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపారు. కాగా.. ఎల్ఏసీ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై భారత్- చైనా కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఈ ఒప్పందాన్ని ఇరుదేశాధినేతలు ఆమోదించారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967